# కలెక్టర్ సార్....

- ఏరియా వైద్యశాల పరిస్థితి ఏమిటి....!
- సర్జన్ లేకుండా వైద్య సేవలా...?
- అత్యవసర వైద్య సేవలు పరిస్థితి ఏమిటి....?



వివరాలు 10లో..




# మనం ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం

www.manamepaper.com | శనివారం | 20 | జూన్ | 2026 | పేజీలు : 16




## ఘనంగా రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు

**ఖమ్మం, జూన్ 19(మనం న్యూస్):** కాంగ్రెస్ జాతీయ నాయకులు రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలను జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్‌లో శుక్రవారం నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, శాసనమండలి మాజీ సభ్యులు బాలసాని లక్ష్మీనారాయణ, శాసనసభ మాజీ సభ్యులు కొండబాల కోటేశ్వరరావు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, ఖమ్మం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ యరగర్ల హనుమంతరావు, జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు కొత్తా సీతారాములు, దొబ్బల సౌజన్య, సయ్యద్ గౌస్, మొక్కా శేఖర్ గౌడ్, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, జిల్లా సోషల్ మీడియా కో ఆర్డినేటర్ బండి మాధవరావు, జిల్లా కె కె సీ అధ్యక్షులు విప్లవ కుమార్ మరియు శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ అట్టడుగు వర్గాల ప్రజల మనోభావాల తెలుసుకొనేందుకు కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు జోడో పాదయాత్ర చేసి బలంగా ప్రజలలోకి వెళ్లారని, మంచి నాయకత్వ పటిమగల నిస్వార్థ రాజకీయ నాయకుడు రాహుల్‌గాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు సీనియర్ కాంగ్రెస్ నాయకులు చోటా బాబా, రాష్ట్ర ఓ బి సి ఉపాధ్యక్షులు వడ్డేబోయిన నరసింహారావు,రాష్ట్ర మైనారిటీ ఉపాధ్యక్షులు బి యచ్ రబ్బానీ, రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు జెర్రిపోతుల అంజనీ కుమార్, జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి కిలారి అనిల్ కుమార్,కార్యదర్శులు మూడుముంతల గంగరాజు యాదవ్, పాల్గొన్నారు.

# నీట్ పరీక్షకు ఏర్పాట్లు

**– కలెక్టర్ అంకిత్**
**– ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతించరు**
**– హాజరు కానున్న 1,128 మంది అభ్యర్థులు**



**భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 19 (మనం ప్రతినిధి):** ఈ నెల 21 ఆదివారం జరగబోయే నీట్ 2026 పరీక్ష కేంద్రాల వివరాలను కలెక్టర్ అంకిత్ వెల్లడించారు. జిల్లావ్యాప్తంగా మొత్తం నాలుగు పరీక్షా కేంద్రాలలో నిర్వహిస్తున్నట్లుగా తెలిపారు. మొదటగా సింగరేణి కాలరీస్ ఉమెన్స్ డిగ్రీ మరియు పీ.జీ కళాశాలలో 360 మంది విద్యార్థులు ,టి జి ఎస్ డబ్ల్యు ఆర్ స్కూల్ జూనియర్ కళాశాల (బాలికలు) పాల్వంచ సెంటర్లో 288 మంది విద్యార్థులు, గవర్నమెంట్ డిగ్రీ కళాశాల అటానమస్ పాల్వంచలో 240 మంది విద్యార్థులు, ప్రభుత్వ ఆరట్స్ అండ్ సైన్స్ కళాశాల కొత్తగూడెంలో 240 మంది విద్యార్థులు, ఇలా మొత్తం 1,128 మంది విద్యార్థులు ఈ జిల్లాలో పరీక్షకు హాజరుకానున్నారు.ఈ మేరకు నీట్–2026 పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు జిల్లా కలెక్టర్ కొన్ని సూచనలను చేశారు.విద్యార్థులు పరీక్ష ప్రారంభానికి కనీసం రెండు గంటలు ముందుగానే తమకు కేటాయించిన పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని, ఒక్క నిమిషం ఆలస్యమైనా గేట్స్ మూసేస్తారని, అలాగే అభ్యర్థులు మీకు హాల్ టికెట్లో సూచించిన పరీక్షా కేంద్రం ఉన్న ప్రాంతాన్ని ముందుగానే తెలుసుకోవడం ద్వారా పరీక్ష రోజు ఇబ్బందులు ఎదురుకాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అభ్యర్థులు అడ్మిట్ కార్డ్ , చెల్లుబాటు అయ్యే ఫోటో గుర్తింపు కార్డు , రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు తప్పనిసరిగా వెంట తీసుకురావాలని , మరియు వదులుగా ఉండే దుస్తులను ధరించాలని సూచించారు . మొబైల్ ఫోన్స్, స్మార్ట్ వాచీలు, బ్లూటూత్ పరికరాలు, ఎలక్ట్రానిక్ వస్తువులు , ఆర్నమెంట్స్, మరియు ఇతర నిషేధిత వస్తువులు పరీక్షా కేంద్రానికి తీసుకు రాకూడదని తెలిపారు. విద్యార్థులు ఎలాంటి ఆందోళనకు గురికాకుండా ఆత్మవిశ్వాసంతో పరీక్ష రాయాలని తల్లిదండ్రులు కూడా విద్యార్థులను సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరేలా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. నీట్ 2026 పరీక్ష అత్యంత ప్రతిష్టాత్మకమైన జాతీయస్థాయి ప్రవేశపరీక్ష కావున విద్యార్థులు తల్లితండ్రులు మరియు పరీక్షా సిబ్బంది అందరూ ఎన్ టి ఏ నిర్దేశించిన నిబంధనలు, మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని , నిబంధనల ఉల్లంఘనకు పాల్పడినట్లయితే సంబంధిత చర్యలు తీసుకొనబడతాయని హెచ్చరించారు.

# ‘సర్’ను పారదర్శకంగా, నిష్పాక్షికంగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**
**ప్రతి ఓటరు వివరాలను సమగ్రంగా పరిశీలించాలి**
**ప్రతి ఇంటికి బీఎల్వో చేరుకొని**
**పూర్తి స్థాయిలో పరిశీలన చేయాలి**
**డ్రాఫ్ట్ ఓటరు జాబితా సిద్ధం చేసే ముందు**
**ప్రతి అభ్యంతరాలు, క్లెయిమ్లపై**
**క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించాలి**
**రఘునాథపాలెం మండలం కేంద్రంలో**
**ఎస్.ఐ.ఆర్. ప్రక్రియను తనిఖీ చేసిన కలెక్టర్**



**ఖమ్మం, జూన్ 19(మనం న్యూస్):** ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చూసే ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ కు ప్రజలందరూ తమ పూర్తి వివరాలతో స్వచ్ఛందంగా సహకరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు.శుక్రవారం ఖమ్మం నియోజకవర్గం రఘునాథపాలెం మండల కేంద్రంలో నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(ఎస్ఐఆర్) మ్యాపింగ్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కలెక్టర్ గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ద్వారా ప్రతి ఓటరు వివరాలను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలిస్తూ, మ్యాపింగ్ ప్రక్రియ మరింత వేగవంతంగా చేయాలని అధికారులకు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ఎలాంటి పొరపాట్లు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని, ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియలో బీఎల్ఓల పని తీరును నిరంతరం పర్యవేక్షిస్తూ, లక్ష్యాలకు అనుగుణంగా వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో ఖచ్చితమైన ధృవీకరణ, సరైన డేటా నమోదు, పారదర్శకత తో పని చేయాలన్నారు. ఎస్ఐఆర్ లో భాగమైన మండలాలు, కార్పోరేషన్, మున్సిపాలిటీ సంబంధించి ప్రతి ఓటర్లను మ్యాపింగ్ చేసే విధంగా టార్గెట్ పెట్టుకొని వంద శాతానికి చేరుకోవాలన్నారు. ప్రత్యేక సమగ్ర ఓటరు సవరణ ప్రక్రియను జూన్ 24 నుంచి జులై 25 వరకు చేపట్టనున్నారన్నారు. డబుల్ ఓట్లు, మరణించిన ఓటర్ల వివరాలను ధృవీకరించి, తొలగింపు ప్రక్రియ చేపట్టాలని సూచించారు. బదిలీ ఓటర్లు, మరణించిన ఓటర్ల వివరాలను సక్రమంగా పరిశీలించి, రికార్డులను నవీకరించాలని తెలిపారు.స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రధాన లక్ష్యం, ఎన్నికల సిబ్బంది విధులు, పౌరుల భాగస్వామ్యం, ఓటర్ల జాబితాలో పేర్ల నమోదు, మార్పులు, తొలగింపులు వంటి అంశాలపై అవగాహన పెంచడం ద్వారా ప్రతి అర్హ పౌరుడు ఎన్నికల ప్రక్రియలో భాగస్వామి కావడానికి సహకరించాలని అధికారులు కృషి చేయాలన్నారు.బీఎల్వోలు ఇంటింటికి వెళ్లి ఎన్యూమరేషన్ ఫారమ్లు పంపిణీ, సేకరణ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. అర్హులైన ప్రతి ఓటరును జాబితాలో చేర్చి, అనర్హులైన ఓటర్ల వివరాలను 15లో..

# సాధారణ ప్రసవాలకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

**వైద్యులు, సిబ్బంది సమయపాలనతో బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలి**

**తిరుమలాయపాలెం 100 పడకల ఏరియా హాస్పిటల్ నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలి**

**సామాజిక ఆరోగ్య కేంద్రం తనిఖీ చేసి, నూతనంగా నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ పనుల పురోగతిని పరిశీలించిన కలెక్టర్**



**తిరుమలాయపాలెం, జూన్ 18 మనం న్యూస్** ప్రభుత్వం ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలపై ప్రత్యేక దృష్టి సారించిందని, ఆరోగ్య కేంద్రాలకు వచ్చే ప్రతి రోగికి సత్వర మెరుగైన సేవలు అందేలా వైద్య సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. పాలేరు నియోజకవర్గంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు. తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని క్యాజువాలిటీ, లేబర్ రూమ్, ఎమర్జెన్సీ వార్డ్, ఓపి రూమ్, ల్యాబ్, కాన్పుల అపరేషన్ థియేటర్, ప్రసుతి వార్డు, అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాలు, రోగులకు అందుతున్న సేవలు, మందుల నిల్వలు, సిబ్బంది హాజరు తదితర అంశాలను పరిశీలిస్తూ రోగులతో మాట్లాడి ఆసుపత్రిలో అందుతున్న సేవల వివరాలను ఆరా తీశారు. ఔషధ నిల్వల గదిని పరిశీలించి అవసరమైన మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రోగులకు అత్యవసర మందుల నిల్వలు, చికిత్స విధానంలో ఏలాంటి ఆలస్యం లేకుండా వైద్య సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ వైద్యులు, సిబ్బంది సకాలంలో అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్య చికిత్స అందించాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచి, రోగులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించాలని అన్నారు. తిరుమలాయపాలెం ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలు పెంచడానికి చర్యలు తీసుకోవాలని, ఆశా కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ గర్భిణీ మహిళలను ఎప్పటికప్పుడు ఫాలోఅప్ చేయాలని, ప్రభుత్వ ఆసుపత్రులలో ఉన్న వసతులను వినియోగించుకుంటూ ప్రసవాల సంఖ్య పెంచాలని ఆ దిశగా వైద్య అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అనంతరం తిరుమలాయపాలెం మండలం కేంద్రంలో నూతనంగా 26 కోట్ల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న 100 పడకల ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ భవన నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నిర్మాణాలకు ఉపయోగించే కాంక్రీట్, సిమెంట్, ఐరన్ ల నాణ్యత ను పర్యవేక్షించారు. హాస్పిటల్ లో గుర్తించిన ప్రాధాన్యత పనులు త్వరితగతిన నాణ్యతతో పూర్తి చేయాలని, జిల్లా యంత్రాంగం పనుల పూర్తిలో సహకారం అందించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వం వైద్య రంగ అభివృద్ధిని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని ముందుకు సాగుతున్నదని తెలిపారు. మండల, గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన, మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడమే ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని అన్నారు. పనుల నాణ్యతపై ఎటువంటి రాజీ ఉండకూడదని, ప్రతి దశలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్మాణాలు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పనుల్లో ఆలస్యం లేకుండా ముందస్తు ప్రణాళికతో అవసరమైన వనరులు సమకూర్చుకుని, నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని సూచించారు. పెండింగ్ ఉన్న ఆస్పత్రి భవన నిర్మాణ పనులు, పూర్తి చేసి, కావలసిన వైద్య పరికరాలు, మౌళిక సదుపాయాలు ఏర్పంచుకొని ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట డిసిహెచ్ఎస్ డాక్టర్ రాజశేఖర్, మెడికల్ సూపరింటెండెంట్ డా. కృప ఉషశ్రీ, వైద్య శాఖ ఇఇ ఉమామహేశ్వరరావు, గ్రామ సర్పంచ్ ధరావత్ సుజాత నరసింహారావు తిరుమలాయపాలెం మండల ఎంపిడివో సిలార్ సాహెబ్, తహసీల్దార్ విల్సన్, వైద్యాధికారులు, డాక్టర్ సురేష్ డాక్టర్ బోల్లి కొండ శ్రీనివాసరావు డాక్టర్ నాగేశ్వరరావు డాక్టర్ వైదేహి డాక్టర్ ప్రసన్న జ్యోతి డాక్టర్ బాలు డాక్టర్ చంద్రశేఖర్ గ్రేడ్ 2 లక్ష్మి పంచాయతీ కార్యదర్శి రమేష్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ఆపదలో అండగా మంత్రి పొంగులేటి

**మృతుల కుటుంబాలకు రూ.6.40 లక్షల ఆర్థిక సాయం అందించిన పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్**

**ప్రజల కష్టాల్లో తోడుగా నిలిచిన మానవతా నాయకత్వం 64 కుటుంబాలకు ఆర్థిక భరోసా**

**తిరుమలాయపాలెం జూన్ 19 (మనం న్యూస్)** తిరుమలాయపాలెం మండల పరిధిలో ఇటీవల వివిధ కారణాలతో కుటుంబ పెద్దలను కోల్పోయి ఆవేదనలో ఉన్న కుటుంబాలకు తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సూచన మేరకు పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మానవతా దృక్పథంతో ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మొత్తం 64 మంది మృతుల కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి రూ.10,000 చొప్పున మొత్తం రూ.6,40,000లిలి ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. తిరుమలాయపాలెం మండలంలోని పలు గ్రామాలకు చెందిన బాధిత కుటుంబాలకు ఈ సహాయం చేరింది. ఈ సందర్భంగా పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ మాట్లాడుతూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రజల కోసం పనిచేసే నాయకుడిగానే కాకుండా కష్టకాలంలో అండగా నిలిచే వ్యక్తిగా ప్రజల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని అన్నారు. "ప్రజలు సంతోషంగా ఉన్నప్పుడు మాత్రమే కాదు... కష్టాల్లో ఉన్నప్పుడు కూడా వారి వెంట నిలబడటమే నిజమైన ప్రజాసేవ. కుటుంబ పెద్దను కోల్పోయిన సమయంలో ఆ కుటుంబానికి ధైర్యం చెప్పడం, సహాయం చేయడం మంత్రి పొంగులేటి సేవా దృక్పథానికి నిదర్శనం" అని పేర్కొన్నారు. పాలేరు నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమం రెండింటినీ సమానంగా ముందుకు తీసుకెళ్తూ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటున్న నాయకుడు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



అని అన్నారు. ప్రతి గ్రామం -- ప్రతి కుటుంబం సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని తెలిపారు. ప్రజల బాధను తన బాధగా భావించి స్పందించే నాయకత్వమే మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి"లిలి అని చావా శివరామకృష్ణ కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బోడ మంగిలాల్ మండల కాంగ్రెస్ నాయకులు గుగ్గిళ్ళ అంబేద్కర్ తాటికొండ కిరణ్ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దూదిమెట్ల వెంకట్. ధరావత్ వినోదం కర్నాటి రాజేంద్రప్రసాద్ సిరి గద్దె ఉపేందర్ పుసులూరి సురేష్ దుబాకుల పిచ్చయ్య పత్తి నాగేశ్వరరావు మదనపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ . నల్లమల ప్రతాప్ ఆత్మ కమిటీ డైరెక్టర్ బెల్లం రాము తిమ్మిడి వెంకట్ చీమ లక్ష్మయ్య బానోతు సిమ్లా పోట్ల కిరణ్ చామకూరి శ్రీనివాస్. రమేష్ షేక్ సలీం బెజ్జనబోయిన రాంబాబు నరేష్ వేల్పుల వీరన్న కట్కూరి శ్రీనివాస్ రెడ్డి రామ్ రెడ్డి సంఘ బత్తుల సుమన్ భానోత్ అనిల్ షేక్ కరీం సైదా వరిగడ్డి సాగర్ గొల్ల లింగయ్య లింగన్న గ్రామ నాయకులు పొంగులేటి అభిమానులు పాల్గొన్నారు.

మనం



# పాలేరు

కూసుమంచి - నేలకొండపల్లి- ఖమ్మం రూరల్ - తిరుమలాయపాలెం

## సంగు మల్లి బాబు యాదవ్ పార్థివ దేహానికి నివాళులర్పించిన బిఆర్ఎస్ శ్రేణులు



**తిరుమలాయపాలెం జూన్ 19 (మనం న్యూస్)** రోడ్డు ప్రమాదంలో గాయపడి హైదరాబాదులో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందిన తిప్పారెడ్డి గూడెం గ్రామానికి చెందిన సంగు ఐలయ్య కుమారుడు సంగు మల్లి బాబు యాదవ్ పార్థివ దేహానికి పూలమాలు వేసి నివాళులు అర్పించిన తిప్పారెడ్డిగూడెం బి ఆర్ఎస్ గ్రామ శాఖ అనంతరం మృతుని కుటుంబానికి బిఆర్ఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందించారు

## ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌పై చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలి



**తిరుమలాయపాలెం జూన్ 19 (మనం న్యూస్)** తిరుమలాయపాలెం మండలంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు సమావేశమై పత్రిక ప్రకటన ద్వారా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గారిపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ, తెలంగాణ గురుకులలో పాఠశాల /కళాశాల లో,జరిగిన దోపిడిపై ప్రజా సమస్యలపై నిత్యం పనిచేస్తున్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గారి పై సీఎం రేవంత్ రెడ్డి వ్యక్తిగత దూషణలు చేయడం, దొర అహంకారం ఇది సరైన పద్ధతి కాదని,ప్రజాస్వామ్యంలో భిన్నాభిప్రాయాలు సహజమే అయినప్పటికీ వ్యక్తిత్వ హననానికి దారితీసే వ్యాఖ్యలను ప్రతి ఒక్కరూ ఖండించాలని సూచించారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గారిపై చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు పోలేపొంగు వెంకటేశ్వర్లు, గోల్ తండా ఉపసర్పంచ్ షేక్.చందు, గంట కృష్ణ, భానోత్ రమేష్, గుగ్గిళ్ళ అశోక్, టేకుమట్ల బాబురావు, గద్దల మన్మధరావు , గంట నారాయణ, బానోత్ మోహన్, ఏకాంబరం కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ నిరసనను వ్యక్తం చేశారు. అనంతరం పార్టీ ఐక్యతను చాటుతూ నినాదాలు చేశారు.



## వర్షాకాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ**

**తిరుమలాయపాలెం జూన్ 19 (మనం న్యూస్)** వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో ప్రజల ఆరోగ్య రక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలని పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ సూచించారు. గ్రామాల్లో పనిచేస్తున్న ఏఎన్ఎంలు ప్రజలను అప్రమత్తం చేస్తూ జనల్ జ్వరాలు, వైరల్ ఫీవర్లు, దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం, నిల్వ నీరు ఉండనివ్వకపోవడం, తాగునీటిని మరిగించి వాడటం, చిన్నపాటి జ్వరం వచ్చినా నిర్లక్ష్యం చేయకుండా వెంటనే ప్రభుత్వ వైద్య సిబ్బందిని సంప్రదించాలని తెలిపారు. అలాగే గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి ఆరోగ్య సూచనలు అందించడం, జ్వర లక్షణాలపై ప్రజలకు అవగాహన కల్పించడం, చిన్నారులు, వృద్ధులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకునేలా చూడాలని ఏఎన్ఎంలకు సూచించారు. లి"ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ ప్రాధాన్యత.. వర్షాకాలంలో అప్రమత్తతే రక్షణ"లి అని చావా శివరామకృష్ణ పేర్కొన్నారు. గ్రామస్థులు ఆరోగ్య సిబ్బందికి సహకరించి పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బోడ మంగీలాల్ నాయక్ మాజీ ఎంపీటీసీ గుగ్గిళ్ళ అంబేద్కర్ వార్డు సభ్యులు వెంకటేష్ అబ్బాస్ ఏఎన్ఎం లు ఆర్ సీత అనిత ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# మనం



# వైరా

వైరా - కారేపల్లి - కొణిజర్ల - ఏన్కూరు - జూలూరుపాడు

## ప్రభుత్వ ఉచిత పుస్తకాలు సద్వినియోగం చేసుకోవాలి

### ఖమ్మం జిల్లా ఇంటర్ విద్యాశాఖ జిల్లా అధికారి రవిబాబు

**వైరా, జూన్ 19 (మనం న్యూస్) :** ప్రభుత్వ ఇచ్చిన ఉచిత పుస్తకాలు సద్వినియోగం చేసుకోవాలని,విద్యా బోధనలో, కాలేజీ అడ్మిషన్లు ,ప్రభుత్వ జూనియర్ కళాశాల ముందంజలో ఉండాలని ఖమ్మం జిల్లా ఇంటర్ విద్యాధికారి రవి బాబు సూచించారు. శుక్రవారం స్థానిక వైరా పట్టణంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ వాసం వీరాస్వామి ఆధ్వర్యంలో జరిగిన స్టాఫ్ సమావేశంలో మాట్లాడుతూ, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న అధ్యాపకులు, సిబ్బంది అంకితభావంతో పనిచేసి విద్యాబోధనలో, అడ్మిషన్ పెంచడంలో కీలకమైన పాత్ర వహించాలని కోరారు. విద్యార్థులకు కమ్యూనికేషన్ స్కిల్స్ నేర్పాలని, ఈ విద్యా సంవత్సరంలో ఇంటర్ మొదటి సంవత్సర విద్యార్థులకు వార్షిక పరీక్షలతో పాటు, ప్రాక్టికల్స్ కూడా అన్ని సబ్జెక్టులో నిర్వహించాలని ,వారికి సమాజం లోని అన్ని విషయాలు అర్థం అయ్యేటట్లు సంబంధిత అధ్యాపకులు చూడాలని కోరారు. సైన్స్ అధ్యాపకులు మారుతున్న పోటీ ప్రపంచంలో విద్యార్థులకు టెక్స్ట్ బుక్ నాలెడ్జి తో పాటు కొత్తగా వస్తున్న మార్పుల్ని తెలియజేయాలని ,నర్సరీ లాంటి వాటిలో ప్రాక్టికల్స్ చేపించాలని కోరారు. ఒకేషనల్ అధ్యాపకులు రోబోట్ మెకానిక్ లో వస్తున్న కొత్త విషయాలని విద్యార్థులు




తెలియజేస్తూ, వారికి ప్రాక్టీస్ నాలెడ్జి అందించాలని వోకేషనల్ విద్యార్థుల సంఖ్య పెంచాలని ఆదేశించారు. విద్యార్థులు హాజరశాతం పెంచడానికి ప్రతిరోజు అధ్యాపకులు కృషి చేయాలని ఎప్పటికప్పుడు సెల్ఫోన్ ద్వారా వారి తల్లిదండ్రులకు మెసేజ్లు పంపించాలని కోరారు. త్వరలో ప్రభుత్వ జూనియర్ కళాశాలకు అల్పాహారం,మిడ్ డే మీల్స్ పథకాలు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. అనంతరం ఇంటర్ బోర్డు పంపిణీ చేసిన తెలుగు అకాడమీ ఉచిత పుస్తకాలను ఇంటర్ విద్యాధికారి రవిబాబు మొదటి సంవత్సర విద్యార్థులకు, ద్వితీయ సంవత్సర విద్యార్థులకు పంపిణీ చేశారు. విద్యార్థులు ఈ పుస్తకాన్ని సద్వినియోగం చేసుకోవాలని పోటీ పరీక్షలకు ఈ పుస్తకాల బాగా ఉపయోగపడతాయని వారు మంచి ఉత్తీర్ణత సాధించాలని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు, అధ్యాపకతర సిబ్బంది పాల్గొన్నారు.

## డీఎంహెచ్వో ఆకస్మిక తనిఖీలు

### డెంగ్యూ నియంత్రణకు డ్రై డే నిర్వహణ కీలకం: డీఎంహెచ్వో డా.డి.రామారావు



**కొణిజర్ల, జూన్ 19 (మనం న్యూస్)** జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారి డా. డి. రామారావు శుక్రవారం కొణిజర్ల, వైరా మండలాల్లో ఆకస్మికంగా పలు ప్రైవేట్ పాథాలజీ ల్యాబొరేటరీలను తనిఖీ చేశారు. కొణిజర్లలోని వెంకటేశ్వర ల్యాబ్తో పాటు వైరాలోని ప్రసాద్ ల్యాబ్, సాగర్ ల్యాబ్, అరవింద ల్యాబ్లను సందర్శించి లైసెన్సులు, రికార్డులు, పరీక్షల నిర్వహణ విధానం, నిబంధనల అమలు తీరును పరిశీలించారు. అనంతరం కొణిజర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్సీ)ను సందర్శించిన ఆయన, ఓపీ, ఐపీ, ల్యాబొరేటరీ, ఫార్మసీ తదితర విభాగాల పనితీరును తనిఖీ చేశారు. వివిధ రిజిస్టర్లు, రికార్డులను పరిశీలించి వైద్య సేవల అమలుపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పీహెచ్సీ పరిధిలో నిర్వహిస్తున్న డ్రై డే కార్యక్రమాన్ని స్వయంగా పరిశీలించారు. దోమల నివారణ చర్యలు, పరిసరాల పరిశుభ్రత, నిల్వ నీటి తొలగింపు, యాంటీ-లార్వల్ చర్యలను మరింత సమర్థవంతంగా చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. డెంగ్యూ, మలేరియా వంటి దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నివారణలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని డా. రామారావు పేర్కొన్నారు. ప్రతి శుక్రవారం డ్రై డే కార్యక్రమాన్ని తప్పనిసరిగా నిర్వహిస్తూ ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని సిబ్బందిని ఆదేశించారు.

## వైరాలో జర్నలిస్టుల ఆందోళన

**వైరా, జూన్ 19 (మనం న్యూస్):** నియోజకవర్గ కేంద్రంలో పని చేస్తున్న ఆర్ సి ఇన్చార్జిలకు మండల స్థాయి అక్రిడేషన్ కార్డులు, జిల్లా బస్సు పాసులు జారీ చేయడాన్ని నిరసిస్తూ యూనియన్లకు అతీతంగా వైరా ప్రింట్ మీడియా జర్నలిస్టులు శుక్రవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు ఆందోళన నిర్వహించారు. అనంతరం తహసిల్దార్ సురేష్ కు వినతిపత్రం అందజేసి, గతంలో అమలులో ఉన్న విధానంలోనే అక్రిడేషన్ కార్డులు, బస్సు పాసులు మంజూరు చేయాలని కోరారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల హక్కుల సాధన కోసం దశలవారీగా ఆందోళనలు చేపట్టాలని నిర్ణయించారు. జర్నలిస్టులు మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి అందే శాశ్వత ప్రయోజనాలైన అక్రిడేషన్ కార్డులు, బస్సు పాసుల విషయంలో లకాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం సరైంది కాదని విమర్శించారు. బ్యూరోలు, డెస్క్ జర్నలిస్టులు, మండల విలేకరులను వేర్వేరుగా విభజించి, కార్డుల రంగుల్లోనూ తేడాలు చూపడం తగదన్నారు. జీవో నెం. 252 జర్నలిస్టుల మధ్య చిచ్చు పెట్టిందని, జర్నలిస్ట్ ప్రతినిధులను అనేక విధాలుగా విస్మరిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిలా పనిచేస్తున్న జర్నలిస్టులను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. గత 15 నుంచి 30 ఏళ్లుగా అమలులో ఉన్న విధానాన్ని కొనసాగిస్తూ నియోజకవర్గ స్థాయిలో పనిచేస్తున్న పత్రికల ఆర్సీ ఇన్చార్జ్లకు గుర్తింపు కల్పించి, జిల్లా అక్రిడేషన్తో పాటు రాష్ట్ర స్థాయి బస్సు పాసులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు న్యాయం జరగని పక్షంలో హక్కుల కోసం మరింత ఉధృతంగా పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు పారుపల్లి కృష్ణారావు, మేడ సూర్య ప్రసాద్, సూతకాని ప్రేమ్ చాంద్ ,గొల్లమందల విజయ్, పులి కృష్ణార్జునరావు, గొడ్ల ప్రశాంత్, శ్రీనివాసరావు,అది శ్రీకాంత్,వీరారెడ్డి తదితరులున్నారు.



## పంటలకు బోనస్, కొనుగోలు గ్యారంటీ ఇవ్వాలి

### కోతులను నియంత్రించి ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించాలి

### తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు

**కొణిజర్ల, జూన్ 19 (మనం న్యూస్) :** పెసర, మినుము, కంది, చెరకు, కూరగాయల వంటి ప్రత్యామ్నాయ పంటలకు బోనస్తో పాటు కొనుగోలు గ్యారంటీ కల్పించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. శుక్రవారం కొణిజర్ల మండలంలో రైతు సంఘం ఆధ్వర్యంలో పంటల సాగు పరిస్థితులపై అధ్యయన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు మొగ్గు చూపాలంటే కోతుల బెడదను నియంత్రించడంతో పాటు పంట ఉత్పత్తులకు బోనస్ అమలు చేసి, కొనుగోలు గ్యారంటీ కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఏడు రకాల వరి సాగుపై రైతుల్లో పెద్దగా ఆసక్తి కనిపించడం లేదని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఒకే విధానాన్ని అమలు చేయకుండా, జిల్లా వారీగా వాతావరణ పరిస్థితులు, తెగుళ్ల ప్రభావం, దిగుబడులను పరిగణనలోకి తీసుకుని వరి రకాలను ఎంపిక



చేయాలని సూచించారు. ప్రస్తుతం ప్రభుత్వం ప్రకటించిన ఏడు రకాల వరి వంగడాల్లో బీపీటీ-5204 (సాంబమసూరి) మినహా మిగిలిన రకాలపై ఖమ్మం జిల్లా రైతులకు ఆశించిన స్థాయిలో దిగుబడులు వస్తాయన్న నమ్మకం లేదన్నారు. ప్రభుత్వం విడుదల చేసిన ధాన్యం, మొక్కజొన్న బకాయిలను రైతులకు పూర్తిస్థాయిలో అందించాలని, బ్యాంకులు పాత రుణాల పేరుతో నగదును నిలిపివేయడం సరికాదన్నారు. రైతులకు అవసరమైన మేర యూరియాను ప్రభుత్వం అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాషా, ప్రసాద్, పురుషోత్తం, ఖాసిం, వెంకటప్పయ్య, గోపాలరావు, సాంబశివరావు, మంగీలాల్, కృష్ణకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అగ్ర నాయకుడి పట్ల అధికార పార్టీ చిన్నచూపు?

### పార్టీ నెంబర్ వన్ నాయకుడి జన్మదిన వేడుకల పట్ల పార్టీకి పట్టింపేది?

### మండల నాయకత్వం పని తీరుపట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తున్న పార్టీ శ్రేణులు!



**కారేపల్లి, జూన్ 19 (మనం న్యూస్) :** కాంగ్రెస్ పార్టీలో అగ్ర నాయకుడిగా,భావి భారత ప్రధానిగా పిలవబడుతున్న రాహుల్ గాంధీ జన్మదిన వేడుకల సంబురాలు కారేపల్లి మండలంలో శుక్రవారం కనిపించలేదు. రాష్ట్రస్థాయి నాయకుల,మంత్రుల, ఎమ్మెల్యేల జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకునే కాంగ్రెస్ కార్యకర్తలు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను నిర్వహించుకోవడంలో ఎందుకు విఫలమయ్యారనే చర్చ ఇప్పుడు కారేపల్లిలో హాట్ టాపిక్ గా మారింది. ప్రత్యేకమైన పరిస్థితుల దృష్ట్యా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలకు దూరంగా ఉన్నట్లు పార్టీ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటనలు కూడా వెలువడలేదు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండి కూడా తమ పార్టీ అగ్ర నాయకుడి జన్మదిన వేడుకలను జరుపుకోకపోవడం పట్ల ఇంట్రస్ట్ చూపకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికే అధికార కాంగ్రెస్ పార్టీ రెండు వర్గాలుగా చీలిపోయి ఒకరిపై ఒకరు బురద జల్లుకుంటూ ముందుకు సాగుతున్నప్పటికీ,పార్టీ పరంగా అందరికి అగ్ర నాయకుడు రాహుల్ గాంధీనే అయినప్పుడు ఒకే వేదికపైనో (లేదా) వేరువేరుగానో జన్మదిన వేడుకలు జరుపుకోవాల్సి ఉన్నా కారేపల్లిలో మాత్రం రాహుల్ గాంధీ బర్త్ డే కేక్ కట్ కాలేదు. ఈ వ్యవహారం పట్ల క్షేత్రస్థాయిలో ఉన్న కాంగ్రెస్ క్యాడర్ మాత్రం మండల నాయకత్వం పనితీరు పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ముందుండి మార్గం చూపించి నడిపించాల్సిన నాయకులే ఉత్సాహంగా పనిచేయకపోతే గ్రామాల్లో ఉండి పార్టీ బలోపేతానికి పనిచేయాల్సిన నాయకుల్లో ఉన్న ఆత్మవిశ్వాసం సన్నగిల్లి, క్యాడర్ నిరుత్సాహానికి గురయ్యే ప్రమాదం ఉందని పలువురు నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భవిష్యత్తులో ఇలాంటి పొరపాట్లు పునరావృత్తమైతే కారేపల్లి మండల నాయకత్వం పట్ల గ్రామస్థాయి నాయకులకు నమ్మకం సన్నగిల్లిపోయి,అంతిమంగా అధికార కాంగ్రెస్ పార్టీలో నాయకుల మధ్య సమన్వయం దెబ్బ తిని..పార్టీ మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందేమోనని పలువురు రాజకీయ విశ్లేషకులు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. సింగరేణి మండలంలో ఇటీవల జరిగిన జీపీ ఎన్నికల్లో రాహుల్ గాంధీ ఫోటో పెట్టుకుని సర్పంచులుగా, వార్డు సభ్యులుగా గెలిచిన వారు సైతం తమ తమ గ్రామాల్లో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు జరుపుకున్న దాఖలాలు శుక్రవారం ఎందుకో కనిపించలేదు!

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**ఎర్రుపాలెం, జూన్19 (మనం న్యూస్)** : ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ అగ్రనేత లోక్‌సభ ప్రతిపక్ష నాయకులు భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొగ్గుల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి రాహుల్ గాంధీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలకు స్వీట్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా బొగ్గుల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణ సామాజిక న్యాయం యువత మరియు రైతుల సంక్షేమం కోసం నిరంతరం పోరాడుతున్న రాహుల్ గాంధీ ప్రజల ఆశయాలను ముందుకు తీసుకెళ్తున్న గొప్ప నాయకుడని కొనియాడారు ఆయనకు ఆయురారోగ్యాలు కలిగి మరెన్నో సంవత్సరాలు ప్రజాసేవ చేయాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు జిల్లా ఉపాధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి టీపీసీసీ నాయకులు శీలం ప్రతాప్ రెడ్డి మాజీ భద్రాచలం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ ఆయిలూరి వెంకటేశ్వర రెడ్డి మండల సీనియర్ నాయకులు వెంకటాపురం సర్పంచ్ బొగ్గుల గోవర్ధన్ రెడ్డి,అనుమోలు వెంకట క్రిష్ణారావు మండల ఉపాధ్యక్షులు శీలం శ్రీనివాస్ రెడ్డి,మండల కిసాన్ సెల్ అధ్యక్షులు లక్ష్మీ పురం సర్పంచ్ తలపురెడ్డి నాగిరెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆత్మకమిటి డైరెక్టర్ కంచర్ల వెంకట నరసయ్య ఎర్రుపాలెం సొసైటీ వైస్ చైర్మన్ కడియం శ్రీనివాసరావు మార్కెట్ కమిటీ డైరెక్టర్ గూడేటి



బాబురావు ఆత్మకమిటి డైరెక్టర్ లు షేక్ ఇస్మాయిల్ బాణవత్ శ్రీను మీడియా సెల్ చైర్మన్ మల్లెల లక్ష్మణ రావు యూత్ కాంగ్రెస్ నాయకులు దేవరకొండ రాజీవ్ గాంధీ మండల బీసీ సెల్ అధ్యక్షులు కోటపాటి రంగారావు ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాసరావు,క్లస్టర్ ఇంచార్జ్ శీలం వెంకట రామిరెడ్డి మండల సీనియర్ నాయకులు సముద్రాల పురుషోత్తం సామినేని హనుమంతరావు దేవరకొండ వెంకట రత్నం బుర్రా నారాయణ జానకి శివయ్య,మొగిలి అప్పారావు కర్నాటి సుధాకర్ రెడ్డి వెన్నపూస కృష్ణారెడ్డి గూడేటి మోహన్ రావు దేవరకొండ చిరంజీవి వేమిరెడ్డి సంజీవ్ రెడ్డి యరమల శ్రీనివాస్ రెడ్డి దేవరకొండ రవి నంద్రు రవి కుమార్ నల్లమోతు ప్రభాకర్ మేషపోగు రాజు అద్దంకి బాలరాజు పార్శపు ప్రసాద్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాలోని నాయకులు సర్పంచులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**మధిర, జూన్ 19 (మనం న్యూస్) :** రాహుల్ గాంధీ నాయకత్వంపై దేశ ప్రజల్లో నమ్మకం పెరుగుతోందని,ఆయన దేశ ప్రధాని అవ్వటం ఖాయమని మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత ధీమా వ్యక్తం చేశారు.శుక్రవారం కాంగ్రెస్ అగ్రనేత,లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ 56వ జన్మదిన వేడుకలను మధిర కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మధిర మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత హాజరై, కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సామినేని సుజాత మాట్లాడుతూ, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నాయకత్వంపై దేశ ప్రజల్లో నమ్మకం పెరుగుతోందని,ఆయన దేశ ప్రధాని అవ్వటం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ ప్రధాని పీఠాన్ని అధిష్టించినప్పుడే దేశంలోని యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తాయని, నిరుద్యోగ సమస్యకు శాశ్వత పరిష్కారం దొరుకుతుందని ఆమె పేర్కొన్నారు. యువతకు స్ఫూర్తిప్రదాత రాహుల్ రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర' దేశ రాజకీయాల్లోనే కాకుండా, సామాజికంగా ఎంతో స్ఫూర్తిదాయకమని సుజాత కొనియాడారు.కష్టాల్లో ఉన్న ప్రజల పక్షాన నిలబడుతూ, వారి



గొంతుకగా మారిన రాహుల్ గాంధీ శైలి ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు, ముఖ్యంగా యువతకు ఎంతో ప్రేరణనిస్తుందని ఆమె చెప్పారు.ఆయన ఆశయాలే మా లక్ష్యం..ఆయన చూపిన బాటలోనే మేమంతా నడుస్తాం అని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కోనా ధని కుమార్,మండల పట్టణ అధ్యక్షులు పారుపల్లి విజయ్ కుమార్,తలుపుల వెంకటేశ్వర్లు,మున్సిపల్ కౌన్సిలర్లు, జిల్లా అధికార ప్రతినిధి కర్నాటి రామారావు,మిరియాల వెంకటరమణ గుప్తా, వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి,సూర్యదేవర కోటేశ్వరరావు,తదితర ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైల్వే హద్దులు సర్వే జరిపిన ప్రభుత్వ సర్వేయర్ ఉషారాణి

**మధిర, జూన్ 19 (మనం న్యూస్) :** దెందుకూరు గ్రామంలోని రైతుల భూముల్లో అక్రమంగాపాతిన రైల్వే హద్దు రాళ్ళ నుదెందుకూరు గ్రామం రెవెన్యూ పరిధిలోని డొన్లైన్లో రైల్వే వారు పరిధి దాటి రైతులు భూముల్లో రాళ్లు పాతడం జరిగింది. దీనిని ఎప్పటినుండో రైతులు ప్రతి ఒక్క రైల్వే అధికారులు కలిసి వివరించడం జరిగింది. గురువారం మరలా కొంతమంది రైల్వే కాంట్రాక్టర్లు హద్దు రాళ్లు పాతే క్రమంలో గ్రామంలోని రైతులందరూ వచ్చి భూములు అప్పజెప్పి రైల్వే భూములు లో రాళ్లు పాత కోవడం. రైల్వే వారు మరియు రెవెన్యూ వారు ఇద్దరూ కలిసి సర్వే చేసి మా భూమిలో ఉన్న రాళ్లు తీసివేయాలని, రైతుల పాస్ పుస్తకాల్లో 1965 రైల్వే సేకరించిన భూములు పోను మా భూములు మాకు అప్పజెప్పాలని రైల్వే అధికారులు పనులు నిలిపివేయాలని, జిల్లా కలెక్టర్ ని. మరియు మధిర తాహాసిల్దార్ కూడా కలిసి సమస్య వారి దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే స్పందించిన వారు. ప్రభుత్వ సర్వేయర్ ఉషారాణి ని పంపి కొన్ని సర్వే నెంబర్లు లో హద్దులు తీసుకోవడం జరిగినది. రైల్వే వారికి కూడా సర్వే కి వస్తున్నారని తెలియపరచక. వారు సికింద్రాబాద్ డివిజన్ నుండి విజయవాడ డివిజన్ కు మారిన క్రమంలో రాలేకపోతున్నట్లు తెలియజేశారు. సర్వేయర్ సర్వే జరిపి మాకు



కాగితం ఇవ్వాలని కోరినారు. శుక్రవారం రైతులు సమక్షంలో ప్రభుత్వ సర్వేయర్ వచ్చి సర్వే జరిపినారు. రైతు ల సమస్య కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లగా స్పందించిన కలెక్టర్ కు, తాహాసిల్దార్ కు కి కృతజ్ఞతలు తెలియజేశారు. రైతులు ఈ కార్యక్రమంలో దెందుకూరు గ్రామంలోని రైతులు చుంచు విజయ్ కుమార్ ,గుర్రం వెంకట్రావు,అద్దంకి భాస్కరరావు, ఐతం కృష్ణ. కోట శ్రీనివాసరావు.అద్దంకి వెంకట్రావు , చెరుకూరు విసిందరావు,ఊట్ల శంకర్రావు,ఎడ్లపల్లి వెంకటేశ్వరరావు, యడ్లపల్లి రామారావు,ఊట్ల రఘు, చావా వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# సర్ పై బిఎల్‌ఏలకు ప్రత్యేక శిక్షణ

**మధిర, జూన్ 19 (మనం న్యూస్) :** మధిర రిక్రియేషన్ క్లబ్ నందు శుక్రవారం రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని, ఓటర్ల జాబితాను పకడ్బందీగా సిద్ధం చేసేందుకు ఎన్నికల కమిషన్ చేపట్టిన 'ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ ఆఫ్ ఎలక్టోరల్ రోల్స్' (సర్ ) ప్రక్రియలో భాగంగా, బూత్ లెవల్ ఆఫీసర్లు (బి ఎల్ ఓ లు) మరియు బూత్



లెవల్ ఏజెంట్లకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమాన్ని తాహాసిల్దార్ రాళ్ల బండి రాంబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారులు పాల్గొని, ఓటర్ల జాబితా సవరణలో పాటించాల్సిన నిబంధనలు మరియు సాంకేతిక అంశాలపై దిశానిర్దేశం చేశారు.

మనం
జనం కోసం అక్షర యజ్ఞం.



# మధిర

మధిర - ఎర్రుపాలెం - బోనకల్- చింతకాని - ముదిగొండ

## విత్తనాలు,ఎరువుల పురుగు మందుల షాపులను తనిఖీ చేసిన ఏవో, ఎస్ఐ

**మధిర, జూన్19 (మనం న్యూస్) :** మధిర మండల పరిధిలో పలు గ్రామాల్లో నిర్వహిస్తున్న విత్తనాలు, పురుగుల మందు మరియు ఎరువుల షాపులను మండల ఏవో కలిసి రూరల్ ఎస్సై విశ్వ తేజ్ తనిఖీని నిర్వహించారు.




రైతులకు నాణ్యమైన విత్తనాలు పురుగుమందులు అందించాలని, నకిలీ విత్తనాలపై రైతులు అప్రమత్తంగా ఉండాలని రైతు విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు తప్పనిసరిగా సంబంధిత షాప్ నుండి బిల్ తీసుకోవాలని ఈ సందర్భంగా రూరల్ ఎస్సై విశ్వతేజ కోరారు.

## వంద పడకల ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ శ్రీజ..

**మధిర, జూన్ 19 (మనం న్యూస్) :** మధిర మున్సిపాలిటీ పరిధిలోని రెండో వార్డ్ ఎంప్లాయిస్ కాలనీలో గల వంద పడకలాసుపత్రిని అసిస్టెంట్ కలెక్టర్ శ్రీజ శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అక్కడున్న వైద్య సదుపాయాలను పేషెంట్లను



అడిగి తెలుసుకున్నారు నాణ్యమైన వైద్యాన్ని ప్రజలకు అందించాలని సూచించారు. 100 పడకల ఆసుపత్రిలో ల్యాబ్ కు మరియు అవసరమైన పరికరాలను త్వరలో ఏర్పాటు చేయనున్నట్లు సమాచారం.



## పేద విద్యార్థులకు మేలు చేసేలా విద్యా సంస్కరణలు ఉండాలి

### పిఆర్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ రంగారావు

**ఎర్రుపాలెం,జూన్ 19 (మనం న్యూస్) :** మండల శాఖ ఆధ్వర్యంలో మండలంలో సంఘ సభ్యత్వ జనరల్ ఫండ్ క్యాంపెయిన్ చేపట్టినట్లు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి, మదన్ మోహన్ రెడ్డి ఎం. బాబురావు పేర్కొన్నారు క్యాంపెయిన్ లో భాగంగా మొదటి రోజు బనిగండ్లపాడు పెద్ద గోపవరం మామునూరు భీమవరం రామన్నపాలెం ఇనగాలి మీనవోలు తదితర పాఠశాలలో ఉపాధ్యాయులను కలుసుకొని సంఘ సభ్యత్వం తీసుకొని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నట్లు వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ రంగారావు మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకు వస్తున్న విద్యాసంస్కరణలు పేద విద్యార్థులకు మేలు చేకూర్చేలా ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం అయ్యేలా ఉండాలని కోరారు విద్యాసంస్కరణలో మేధావులను విద్యావేత్తలను ఉపాధ్యాయ సంఘం నాయకులను భాగస్వామ్యం చేసి వారి సూచనలు కూడా తీసుకోవాలని పేర్కొన్నారు. సీపీస్ రద్దు పై ప్రభుత్వం మాట నిలుపుకోవాలని 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వర్తింపజేయాలని డిమాండ్ చేసారు ఈ కాయక్రమం లో జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు ఆర్ బ్రహ్మారెడ్డి జిల్లా బాధ్యులు సంగిరెడ్డి నాగరాజు రాష్ట్ర బాధ్యులు జంగా గురునాథరెడ్డి మండల బాధ్యులు చిన్నప్ప రాఘవరావు వెంకట రమణ నరసింహారావు గోపిరెడ్డి మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

మనం
సత్తుపల్లి
సత్తుపల్లి - వేంసూరు - పెనుబల్లి - కల్లూరు - తల్లాడ



# శాశ్వత హాస్టళ్లు ఏర్పాటు చేయాలి

## ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురామ్ రెడ్డికి వినతిపత్రం

## పేద విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు వసతి సౌకర్యాలు అత్యవసరం

## ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వేముల శేఖర్



**కల్లూరు జూన్ 19 (మనం న్యూస్) :** కల్లూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థుల సౌకర్యార్థం బాలురు, బాలికలకు శాశ్వత భవన నిర్మాణంతో కూడిన హాస్టల్ వసతి కల్పించాలని కోరుతూ ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురామ్ రెడ్డికి కళాశాల ప్రిన్సిపాల్ వేముల శేఖర్, అధ్యాపక బృందం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ వేముల శేఖర్ మాట్లాడుతూ కల్లూరు పరిసర గ్రామాల నుంచి ఎంతో మంది పేద, మధ్యతరగతి విద్యార్థులు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యాభ్యాసం చేస్తున్నారని తెలిపారు. హాస్టల్ వసతి లేకపోవడంతో దూర ప్రాంతాల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా బాలికలకు ప్రత్యేక హాస్టల్ సౌకర్యం లేకపోవడం వల్ల అనేక మంది విద్యార్థినులు ఇంటర్మీడియట్ విద్యను మధ్యలోనే నిలిపివేయాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. శాశ్వత భవనాలతో కూడిన హాస్టళ్లు ఏర్పాటు చేస్తే పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడంతో పాటు ఉన్నత చదువులు కొనసాగించే అవకాశం లభిస్తుందని తెలిపారు. అందువల్ల రాష్ట్ర ప్రభుత్వం, సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి కల్లూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు బాలురు, బాలికలకు ప్రత్యేక శాశ్వత హాస్టల్ భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేసి పేద విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని ప్రిన్సిపాల్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు కళాశాల అభివృద్ధి చైర్మన్ పసుమర్తి చందర్ రావు, అధ్యాపక బృందం, పలువురు పాల్గొన్నారు

# విత్తన, ఎరువుల దుకాణాల్లో వ్యవసాయ, పోలీసుల తనిఖీలు




**కల్లూరు టౌన్ జూన్ 19 (మనం న్యూస్) :** నకిలీ విత్తనాలు అరికట్టేందుకు పోలీసు, వ్యవసాయ శాఖ అధికారులు ఉమ్మడిగా శుక్రవారం కల్లూరు మండలంలోని విత్తన, ఎరువులు దుకాణాలలో ఎస్సై హరిత, వ్యవసాయ శాఖ ఏవో రూప ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు వ్యవసాయ శాఖ ఏవో ఆధ్వర్యంలో కల్లూరు లోని ఫర్టిలైజర్స్ అండ్ సీడ్స్ షాపులను సందర్శించి, విక్రయాల రికార్డులు, స్టాక్ వివరాలు, లైసెన్సులు, బిల్లుల నిర్వహణ, నిల్వల పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించారు. రైతులకు విక్రయిస్తున్న విత్తనాలు, ఎరువులు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయా లేదా అనే విషయాన్ని ఆరా తీశారు. అలాగే ప్యాకెట్లపై ఉన్న వివరాలు, తయారీ తేదీలు, గడువు తేదీలు, కంపెనీ గుర్తింపు తదితర అంశాలను పరిశీలించారు. రైతులు విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసే సమయంలో తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని సూచించారు. బిల్లు లేకుండా కొనుగోలు చేసిన వస్తువుల విషయంలో భవిష్యత్తులో సమస్యలు తలెత్తితే చర్యలు తీసుకోవడం కష్టమవుతుందని తెలిపారు. అలాగే అనుమానాస్పదంగా కనిపించే విత్తనాలు లేదా ఎరువుల గురించి వెంటనే వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం అందించాలని కోరారు.

# అమ్మ మాట అంగన్వాడి బాట ర్యాలీ



**వేంసూరు, జూన్ 19 (మనం న్యూస్)** మండల పరిధిలోని రాయుడు పాలెం గ్రామపంచాయతీలో ఐసిడిఎస్ సూపర్వైజర్ వసంత రాణి ఆధ్వర్యంలో అమ్మ మాట అంగన్వాడి బాట ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ మేకల ఇందిరా రమేష్ పాల్గొన్నారు.. పిల్లలచే అక్షరాభ్యాస కార్యక్రమాన్ని సూపర్వైజర్ వసంత రాణి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు, ఆయాలు ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

# జేవియర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 'అన్న-అక్క మెంటార్‌షిప్' డిజిటల్ శిక్షణ తరగతులు ప్రారంభం

**సత్తుపల్లి టౌన్ , జూన్ 19 (మనం న్యూస్ :** స్థానిక జేవియర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల సెమినార్ హాల్‌లో శుక్రవారం రెండు రోజుల పాటు నిర్వహించే 'అన్న-అక్క మెంటార్‌షిప్' కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్. గోపి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో డిజిటల్ లెర్నింగ్ శిక్షణపై ప్రత్యేక దృష్టి సారించారు. ఈ శిక్షణ తరగతులకు కొత్తగూడెం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల అధ్యాపకురాలు హరిత ముఖ్య వక్తగా హాజరయ్యారు. ఆమె నోడల్ టీచర్లకు డిజిటల్ లెర్నింగ్ పద్ధతులు, బోధనా మెలకువలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని, ఉన్నత విద్యలో రాణించడమే ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యమని ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్. గోపి తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఎస్.కె. పీర్ సాహెబ్, నోడల్ టీచర్లు జి. వీరారెడ్డి, సుభాషిని, ఓ. చెన్నారావు, డిగ్రీ మూడవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు పాల్గొన్నారు.



# జర్నలిస్టుల ఉద్యమం ఉధృతం

## తహశీల్దార్ కు వనతి పత్రం

## సమస్య పరిష్కారమయ్యే వరకు ఉద్యమం ఆగదు జర్నలిస్ట్ జేఏసి



**సత్తుపల్లి, జూన్ 19 (మనం న్యూస్)** ఆర్ సి ఇంచార్జ్ గా పనిచేస్తున్న జర్నలిస్టులకు జిల్లా ఎడిషన్ కార్డులు ఇచ్చి రాష్ట్రస్థాయిలో బస్ పాస్ సౌకర్యం కల్పించాలని సత్తుపల్లి జర్నలిస్ట్ జాయింట్ యాక్షన్ కమిటీ తరపున జర్నలిస్టుల సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని స్థానిక ఎమ్మార్వో పున్నం సత్యనారాయణకు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు సీనియర్ జర్నలిస్టు మాట్లాడుతూ గత 20 ఏళ్లుగా లేని నిబంధనను ప్రస్థుత కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డగోలుగా జీవో 252 తీసుకొచ్చి ఆర్ సి ఇంచార్జ్ లుగా ఎన్నో ఏళ్లుగా పనిచేస్తున్న జర్నలిస్టులకు మండల అక్రిడేషన్ కార్డులు ఇచ్చి, జిల్లా బస్సు పాసులు ఇవ్వడం జర్నలిస్టులను చిన్న చూపు చూస్తున్నారని విమర్శించారు. తక్షణమే నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తీసుకొని నియోజకవర్గ స్థాయిలో పనిచేస్తున్న జర్నలిస్టులకు జిల్లా అక్రిడేషన్ కార్డులు మంజూరు చేసి బస్సు పాస్, హెల్త్ కార్డ్, జర్నలిస్టులకు ఇల్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో సీనియర్ రిపోర్టర్లు మాదిరాజు సుధాకర్, ఎండి షైబుద్దీన్, తడికమళ్ళ దేవ, చిన్నిని బాలకృష్ణ, షేక్ ఖాదర్ బాబా, నిమ్మగడ్డ శ్రీకాంత్, రామిశెట్టి లక్ష్మణరావు, భీమిశెట్టి రాము, బి.వి.రామారావు, బేతి ఆనంద్, కె. సతీష్, రాజేష్ రెడ్డి, కె. బాలాజీ, చీపు గంగాధర్, బొల్లిపోగు సురేష్, గురవయ్య, కొత్తపల్లి సుధాకర్, మునీర్, కాకర్ల జగన్, బల్లెం చిరంజీవి, కోట అశోక్ రాజ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**సత్తుపల్లి టౌన్ , జూన్ 19 (మనం న్యూస్) :** దేశ రాజకీయ యవనికపై ప్రజాస్వామ్య పరిరక్షణే లక్ష్యంగా పోరాడుతున్న లోక్‌సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు సత్తుపల్లిలో అత్యంత ఉత్సాహంగా, ఘనంగా జరిగాయి. ఈ వేడుకలు స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించడం విశేషం. ఈ వేడుకల్లో సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆమె కేక్ కట్ చేసి రాహుల్ గాంధీ కి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కార్యాలయం ప్రాంగణం నాయకులు, కార్యకర్తల సందడితో కళకళలాడింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ, రాహుల్ గాంధీ వ్యక్తిత్వాన్ని, ఆయన చేస్తున్న రాజకీయ పోరాటాలను కొనియాడారు. "రాహుల్ గాంధీ కేవలం ఒక రాజకీయ నాయకుడు మాత్రమే కాదు, దేశ ప్రజల హక్కుల కోసం నిరంతరం గళం విప్పే ధీశాలి. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ విలువలను కాపాడటంలో ఆయన చేస్తున్న కృషి దేశ యువతకు, రాజకీయ నాయకులకు ఆదర్శనీయం" అని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని, రాహుల్ గాంధీ కి తమ మద్దతును తెలుపుతూ వేడుకలను జయప్రదం చేశారు.

# సీసీ రోడ్డు నిర్మాణ పనుల ప్రారంభం



**సత్తుపల్లి టౌన్, జూన్ 19 (మనం న్యూస్) :** సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డులో దశాబ్ద కాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపింది. గత 15 ఏళ్లుగా వర్షాకాలంలో బురద, వేసవిలో దుమ్ముతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న స్థానికుల కష్టాలను దృష్టిలో ఉంచుకుని, సత్తుపల్లి శాసనసభ్యురాలు మట్టా రాగమయి దయానంద్ ప్రత్యేక చొరవతో నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులు అధికారికంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ రిహానా కమల్ పాషా మాట్లాడుతూ, ప్రజల మౌలిక వసతుల కల్పనలో తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని, వార్డుల్లోని సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి పరిష్కరిస్తున్నామని తెలిపారు. 5వ వార్డు కౌన్సిలర్ ఎస్.కే. హకీమ్ పర్యవేక్షణలో చేపట్టిన ఈ రోడ్డు నిర్మాణం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వార్డు సభ్యుడు గొర్ల కృష్ణారెడ్డి స్పందిస్తూ, "15 ఏళ్ల మా నిరీక్షణ ఫలించింది. సత్తుపల్లిని ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా మౌలిక సదుపాయాల కల్పనలో వేగం పెంచుతామని ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు స్పష్టం చేశారు.

# మహిళల, బాలికల భద్రతకు షీ టీమ్ అండ

- ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాలతో మేదరి బస్తి పాఠశాలలో అవగాహన కార్యక్రమం
- సోషల్ మీడియా మోసాలు, వేధింపులపై విద్యార్థులకు సూచనలు





కొత్తగూడెం క్రైమ్ , జూన్ 19 : (మనం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ బి. రోహిత్ రాజ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ పర్యవేక్షణలో కొత్తగూడెం జిల్లా షీ టీమ్ ఆధ్వర్యంలో మేదరి బస్తి ప్రభుత్వ పాఠశాలలో మహిళల భద్రత, సైబర్ నేరాల నివారణ, సోషల్ మీడియా మోసాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ ఎస్ఐ లక్ష్మణ్, ఏఎస్ఐ నాగయ్య, పీసీ రాంబాబు, బృంద సభ్యులు పాల్గొని విద్యార్థులు, స్థానిక ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, స్థానిక ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ మహిళలు, బాలికలు సోషల్ మీడియా ద్వారా జరిగే మోసాలు, సైబర్ వేధింపులు, ఫేక్ అకౌంట్లు, ఆన్‌లైన్ బ్లాక్‌మెయిలింగ్, స్టాకింగ్, ఈవ్‌టీజింగ్ వంటి నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వ్యక్తిగత ఫోటోలు, వీడియోలు, ఓటీపీలు, బ్యాంకు వివరాలను అపరిచితులతో పంచుకోవద్దని హెచ్చరించారు. పాఠశాలలు, కళాశాలలు, బహిరంగ ప్రదేశాల్లో మహిళలు, బాలికలపై జరిగే వేధింపులను అరికట్టేందుకు షీ టీమ్స్ నిరంతరం నిఘా నిర్వహిస్తున్నాయని తెలిపారు. ఎలాంటి వేధింపులు ఎదురైనా భయపడకుండా వెంటనే పోలీసులను సంప్రదించాలని, డయల్-100, 112 లేదా షీ టీమ్ హెల్ప్‌లైన్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని వివరించారు. బాల్య వివాహాలు, మానవ అక్రమ రవాణా, మత్తు పదార్థాల వినియోగం, సైబర్ నేరాల వల్ల కలిగే ప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. సమస్యలను దాచిపెట్టకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసులకు తెలియజేయాలని సూచించారు. మహిళల భద్రత కోసం తెలంగాణ పోలీస్ ఉమెన్ సేఫ్టీ వింగ్ చేపడుతున్న కార్యక్రమాలు, షీ టీమ్స్ సేవల గురించి వివరించారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు, స్థానిక ప్రజలు షీ టీమ్ చేపట్టిన అవగాహన కార్యక్రమాన్ని అభినందించారు. మహిళల భద్రతపై ప్రజల్లో చైతన్యం పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని అభిప్రాయపడ్డారు.

## భారతీయ జనతా పార్టీ కొత్తగూడెం పట్టణ కమిటీ విస్తరణ



కొత్తగూడెం టౌన్, జూన్ 19 (మనం న్యూస్) భారతీయ జనతా పార్టీ కొత్తగూడెం పట్టణ కమిటీ విస్తరణ కార్యక్రమం పట్టణ అధ్యక్షుడు శీలం విద్యాసాగర్ ఆధ్వర్యంలో ఘనంగా శుభం ఫంక్షన్ హాల్ నందు నిర్వహించబడింది. ఈ సందర్భంగా పార్టీ బలోపేతం లక్ష్యంగా కొత్త పట్టణ కమిటీని నియమించారు. ఈ సందర్భంగా మాట్లాడిన పట్టణ అధ్యక్షుడు శీలం విద్యాసాగర్ , భారతీయ జనతా పార్టీ అంత్యోదయ సిద్ధాంతంతో ఏర్పడిన పార్టీ అని పేర్కొన్నారు. సమాజంలోని చివరి వ్యక్తికి కూడా అభివృద్ధి ఫలాలు అందాలనే లక్ష్యంతో భారతీయ జనతా పార్టీ పనిచేస్తోందని తెలిపారు. జిల్లా అధ్యక్షుల మార్గదర్శకత్వంలో రాబోయే ఎన్నికల్లో ప్రతి కార్యకర్త అంకితభావంతో పార్టీని మరింత బలోపేతం చేయడానికి భారతీయ జనతా పార్టీ విజయానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని, ప్రజల్లో పార్టీ సిద్ధాంతాలు మరియు కేంద్ర ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు.కొత్తగా నియమితులైన కమిటీ సభ్యులు పట్టణ ఉపాధ్యక్షులు సిద్ధంశెట్టి శ్రీనివాసరావు, బి లలిత్ మరియు పట్టణ మహిళా మోర్చా అధ్యక్షురాలు యామిని , పట్టణ ఎస్టి మోర్చా అధ్యక్షురాలు భూక్యా పూర్ణ, ఎస్సీ మోర్చా హృదయ్, యువమోర్చ రాజేష్, పట్టణ కార్యదర్శులుగా సంకినేని చంటి రాజు, సుహాసిని నియామక పత్రాలు అందజేశారు ,ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు ఆదిమూల రాములు , కనుకుంట్ల రాజమౌళి , గౌడుగు. శ్రీధర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొని కొత్త కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. భారతీయ జనతా పార్టీని మరింత బలోపేతం చేస్తూ, రాబోయే ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ముందుకు సాగుదాం అని నాయకులు పిలుపునిచ్చారు.

## ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న నాయకుడు రాహుల్ గాంధీ



కొత్తగూడెం టౌన్, జూన్ 19 (మనం న్యూస్) కొత్తగూడెం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను టీ.పీ.సీ.సీ సభ్యులు జే.బీ శౌరి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పార్టీ నాయకులు, కార్యకర్తలు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా జేబీ శౌరి మాట్లాడుతూ, రాహుల్ గాంధీ దేశ రాజకీయాల్లో ప్రజల గొంతుకగా నిలుస్తూ, రాజ్యాంగ పరిరక్షణ, ప్రజాస్వామ్య విలువల సంరక్షణ కోసం నిరంతరం పోరాడుతున్న నాయకుడని అన్నారు. అధికారాన్ని ప్రశ్నించే ధైర్యం, ప్రజల సమస్యలను పార్లమెంట్‌లో బలంగా వినిపించే నిబద్ధత, దేశ భవిష్యత్తుపై ఉన్న దూరదృష్టి ఆయనను ప్రత్యేక నాయకుడిగా నిలబెట్టాయని పేర్కొన్నారు.రైతులు, విద్యార్థులు, నిరుద్యోగ యువత, మహిళలు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ వారి తరఫున పోరాటం చేస్తున్న ప్రజానాయకుడు రాహుల్ గాంధీ అని కొనియాడారు. దేశ ప్రజల సంక్షేమం కోసం మరింత శక్తివంతంగా సేవలందించాలని, ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో దీర్ఘాయుష్షుతో ఉండాలని ఆకాంక్షిస్తూ రాహుల్ గాంధీ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బిక్షసాని నాగేశ్వరరావు, నగర కాంగ్రెస్ కన్వీనర్ ఎండి గౌస్ మోహినుద్దీన్, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు అజ్మీర సురేష్ నాయక్, జిల్లా ఆర్గనైజేషన్ సెక్రెటరీ ఫక్రుద్దీన్, యువజన కాంగ్రెస్ పట్టణ ఉపాధ్యక్షుడు ఉస్మాన్ అలీ, చుంచుపల్లి మండల నాయకులు పెగడ బిక్షపతి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోటిరెడ్డి, రాము,ఏలూరు రాందాస్, నిరంజన్ రెడ్డి, గాండ్ల సురేష్, నరసింహ, పల్లి వేణు, సత్యనారాయణ, గుజ్జునూరి నాగేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు....

మనం
జనం కోసం అక్షర యజ్ఞం.
కొత్తగూడెం
కొత్తగూడెం కార్పొరేషన్ - సింగరేణి

## స్త్రీ ,పురుష బేధం లేకుండా ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా విద్యను అర్జించాలి

- జమాతే ఇస్లామి హింద్ సభ్యులు షేక్ అబ్దుల్ బాసిత్





కొత్తగూడెం టౌన్, జూన్ 19 (మనం న్యూస్ ): చదు సంస్కారం నేర్పుతుంది. నైతిక విలువలతో కూడిన చదువును ప్రతిఒక్కరు అర్జించాలని ప్రవక్త ముహమ్మద్ 1450 సంవత్సరాల క్రితమే బోధించారని జమాతే ఇస్లామి హింద్ సభ్యులు షేఖ్ అబ్దుల్ బాసిత్ అన్నారు. పవిత్ర శుక్రవారం సందర్భంగా ఈ రోజు కొత్తగూడెం కార్పొరేషన్ స్థానిక మేదరబస్తి లోని మస్జిద్ ఏ వహీద్ లో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలో పాల్గొని ఆయన మాట్లాడుతూ. నేడు మానవతా విలువలతో కూడిన విద్య కనుమరుగయ్యి పోతుంది అని, ఆర్జించిన జ్ఞానాన్ని మానవ హితం కన్నా మానవ వినాశనానికే ఎక్కువగా ఉపయోగించబడుతుంది అని ఆవేదన వ్యక్తం చేసారునేడు విద్య వ్యాపార వస్తువుగా మారిపోయింది అని, విద్యను డబ్బు సంపాదనే ధ్యేయంగా మారిపోయింది అని ఫలితంగా మనుషులు మధ్య సత్ సంబంధాలు కనుమరుగు అయ్యాయని అన్నారు.ఇస్లాం జ్ఞానాన్ని మానవ హితం కోసం ఆర్జించాలని కోరుతుంది. విద్య నిజ దైవాన్ని గుర్తించి, చావు పుట్టుక నడుమ జీవిత మర్మాన్ని తెలుసుకుని జీవించేలా చేయాలని ఆకాంక్షిస్తుందన్నారు. తల్లిదండ్రులు తమ సంతానానికి ఇచ్చే అత్యుత్తమ బహుమానం చక్కని చదువు సంస్కారాలే అని, చదువును సమాజ హితం కోసం కాకుండా, స్వార్థ స్వలాభం కోసం వినియోగిస్తే నరక శిక్ష అనుబవించ వలసి ఉంటుంది అని హెచ్చరించారని అన్నారు. ఎప్పుడు? ఎక్కడ? ఎలా? ముగిసి పోతుందో తెలియని క్షణ భంగుర ప్రాపంచిక మాయలో పడకుండా, ఆర్జించిన జ్ఞానాన్ని సాటి మానవాళి బాగు కోసం వినియోగించాలని కోరారు. ఈ కార్యక్రమం లో మౌలానా గౌసుద్దీన్. అజ్వర్ బేగ్, జబ్బార్ సాబ్, గాజీసలావుద్దీన్, మంజర్, తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారులకు ఇబ్బంది కలగకుండా ట్రాఫిక్ మళ్లింపు చర్యలు

- లోతు వాగు రైల్వే ఓవర్ బ్రిడ్జి మరమత్తు పనులను పరిశీలించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు



కొత్తగూడెం టౌన్, జూన్ 19 (మనం న్యూస్): ఇల్లందు క్రాస్ రోడ్ నుండి బొమ్మనపల్లి క్రాస్ రోడ్ మధ్యన గల లోతు వాగు గ్రామం వద్ద జాతీయ రహదారి (ఎన్ హెచ్ -930 పి) పైన గల బ్రిడ్జ్ మరమ్మత్తు పనుల నేపథ్యంలో శుక్రవారం నాడు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఇల్లందు క్రాస్ రోడ్, బొమ్మనపల్లి క్రాస్ రోడ్, లోతు వాగు బ్రిడ్జి దగ్గర ట్రాఫిక్ మళ్లింపు ఏర్పాట్లను నిశితంగా తనిఖీ చేసి అధికారులకు పలు సూచనలు చేశారు. ట్రాఫిక్ మళ్లింపు వల్ల స్థానిక ప్రజలకు, ప్రయాణికులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా చర్యలు తీసుకోవాలని, మళ్లింపు పాయింట్ల వద్ద స్పష్టమైన సూచిక బోర్డులతో పాటు, బారికేడ్లను ఏర్పాటు చేయాలని సూచించారు. రాత్రి సమయాలలో రిఫ్లెక్టివ్ జాకెట్స్ ధరించి ట్రాఫిక్ మళ్లింపు చేయాలని సూచించారు. పనులను వేగంగా పూర్తి అయ్యేలా చూస్తూనే, ట్రాఫిక్ జామ్ కాకుండా స్థానిక ప్రజలకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా పోలీస్ సిబ్బంది నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. మరమ్మత్తులు పూర్తి అయ్యేంతవరకు అధికారులు అందరు సమన్వయంతో పనిచేస్తూ త్వరితగతిన పనులు పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పి ఆదినారాయణ, చుంచుపల్లి సిఐ వెంకటేశ్వర్లు, ట్రాఫిక్ ఎస్ఐ ప్రవీణ్, లక్ష్మీదేవిపల్లి ఎస్సై అఖిల, రైల్వే అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# రామవరంలో చెత్త సేకరణకు ప్రత్యేక వాహనం

## ఆవుల సమస్యలను పరిష్కరించాలి

**– మేయర్ మూడు గణేష్‌కు కార్పొరేటర్ ఆకునూరి సుప్రియ వినతి**



**కొత్తగూడెం టౌన్ జూన్ 19, (మనం న్యూస్)**
రామవరం పరిధిలోని 15వ డివిజన్‌లో ఎదురవుతున్న పలు తీవ్ర సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మూడు గణేష్ 15వ డివిజన్ కార్పొరేటర్ ఆకునూరి సుప్రియ గారు శుక్రవారం ఒక లేఖ ద్వారా వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రామవరం పరిధిలోని ఆరు డివిజన్లలో కలిపి సుమారు 100కు పైగా వ్యాపార దుకాణాలు ఉన్నాయని తెలిపారు. అందులోనూ ముఖ్యంగా 15వ డివిజన్‌లోని హైవే రోడ్డుపై, లోపలి మార్కెట్ ప్రాంతంలో అత్యధిక సంఖ్యలో షాపులు ఉన్నాయని పేర్కొన్నారు.

**ప్రధాన సమస్యలు మరియు డిమాండ్లు:**

లి లిప్రత్యేక చెత్త సేకరణ వాహనం ఏర్పాటు:లి కొత్తగూడెం తరహాలో రామవరంలోని ఈ వ్యాపార దుకాణాల నుండి చెత్తను సేకరించడానికి ఎటువంటి ప్రత్యేక వాహనం అందుబాటులో లేదు. దీనివల్ల నివాస గృహాల కోసం కేటాయించిన 'స్వచ్ఛ ఆటో'లపైనే ఆధారపడాల్సి వస్తోందని, ఫలితంగా ఇటు షాపుల చెత్తతో పాటు అటు ఇళ్ల నుండి కూడా చెత్త సేకరణ సరిగ్గా జరగడం లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్య పరిష్కారానికి తక్షణమే ఒక ప్రత్యేక ట్రాక్టర్ లేదా ప్రత్యామ్నాయ వాహనాన్ని కేటాయించాలని కోరారు. ఆవుల సమస్యకు చెక్:లి 15వ డివిజన్‌లో రోడ్లపై తిరుగుతున్న ఆవుల సమస్య తీవ్రంగా ఉందని, దీనివల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని మేయర్ దృష్టికి తీసుకెళ్లారు. రామవరం ప్రజల, వ్యాపారుల ఇబ్బందులను పరిగణనలోకి తీసుకుని, మేయర్ గారు సానుకూలంగా స్పందించి ఈ రెండు సమస్యలకు త్వరలోనే తగిన పరిష్కారం చూపాలని కార్పొరేటర్ ఆకునూరి సుప్రియ ఈ ప్రకటన ద్వారా ఆశాభావం వ్యక్తం చేశారు.

# అభివృద్ధిలో విఫలమైన ముగ్గురు మంత్రులు

**– అక్రమంగా ఆస్తులు సంపాదించడమే వాళ్ళ పని**
**– 23న అశ్వారావుపేటలో హరీష్ రావు పర్యటన**
**– ఇంచార్జ్ ఉప్పల వెంకటరమణ**



**అశ్వారావుపేట, జూన్ 19(మనం న్యూస్ ):** అశ్వారావుపేట నియోజకవర్గ కేంద్రంలోని శ్రీశ్రీ ఫంక్షన్ హాల్‌లో 5మండలాల ముఖ్య నాయకులతో అశ్వారావుపేట నియోజకవర్గ బి ఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమ ఇంచార్జ్ ఉప్పల వెంకట రమణ స్థానిక నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 23వ తేదీన మాజీ మంత్రి హరీష్‌రావు అశ్వారావుపేట పర్యటనపై వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఉప్పల వెంకట రమణ గారు మాట్లాడుతూ అశ్వారావుపేట నియోజకవర్గంలో బి ఆర్ ఎస్ పార్టీనీ మరింత బలపరిచేందుకు. వచ్చే ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరేసే దిశగా అడుగులు వేస్తున్నామని. ఇందులో భాగంగానే మెచ్చా నాగేశ్వరరావు అధ్యక్షతన ఈ నెల 23న అశ్వారావుపేటలోని శ్రీశ్రీ ఫంక్షన్ హాల్ లో సర్ ఓటర్ నమోదు మరియు పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహించనున్నారని. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి హరీష్‌రావు గారు ముఖ్యాతిదిగా హాజరై వారికి అవగాహన కల్పించడమే కాకుండా రాష్ట్ర రాజకీయాలపై మాట్లాడతారని తెలియజేశారు. అనంతరం రాష్ట్రంలోని ముగ్గురు మంత్రులపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావును ఉద్దేశించి మాట్లాడుతూ.. నాగుపల్లి భూముల వ్యవహారంలో 2014లో 23 ఎకరాలుగా ఉన్న భూమి 2023 నాటికి 31 ఎకరాలకు ఎలా పెరిగిందని ఆయన ప్రశ్నించారు. 1/70 చట్టానికి విరుద్ధంగా అక్కడ నాన్-ట్రైబల్ రిజిస్ట్రేషన్ జరిగిందని ఆరోపించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి సంబంధించి రాఘవ కన్‌స్ట్రక్షన్స్ సంస్థను ప్రస్తావిస్తూ.. రాష్ట్రంలో ఏ కాంట్రాక్ట్ అయినా వారికే దక్కుతోందని, కాంట్రాక్టులపై వారే ఆధిపత్యం చెలాయిస్తున్నారని మండిపడ్డారు. ఇక డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కపై విమర్శలు గుప్పిస్తూ.. పర్సంటేజీల (కమీషన్ల) వ్యవహారంలో కాంట్రాక్టర్లంతా ఏకమై సెక్రటేరియట్ వద్ద ఒక ఉప ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా ధర్నా చేయడం రాష్ట్ర చరిత్రలోనే ఎక్కడా జరగలేదని దుయ్యబట్టారు. రాబోయే పార్టీ కార్యక్రమాలను, హరీష్ రావు పర్యటనను, ఆన్‌లైన్ సభ్యత్వ నమోదును విజయవంతం చేయడానికి నాయకులు, కార్యకర్తలు అందరూ ఐక్యంగా పని చేయాలని మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పిలుపునిచ్చారు.

# నేడే డ్రైయిన్లపై ఆక్రమణలు తొలగింపు

**దమ్మపేట, జూన్ 19: (మనం న్యూస్ ):** దమ్మపేట ప్రధాన రహదారికి ఇరువైపులా డ్రైనేజీ లపై ఆక్రమణ చేసిన వారు జూన్ 20వ తేదీ ఉదయం 9 గంటల లోపు స్వచ్ఛందంగా తొలగించాలని లేని పక్షంలో జెసిబి తో తొలగిస్తామని పంచాయతీ కార్యదర్శి బండి అనంత్ కుమార్ సూచించారు. పాలకవర్గం తీర్మానం, అశ్వారావుపేట శాసనసభ్యులు ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, దమ్మపేట గ్రామ సభలో ప్రజల సమక్షంలో ఇచ్చిన ఆదేశాలు, ఎం.పి.డి.ఓ రోడ్డు భద్రత క్రింద పోలీస్ శాఖ వారి ఇచ్చిన ఆదేశాలు, గ్రామ ప్రజలు డ్రైనేజ్ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని కంప్లైంట్ ఇవ్వడంతో చర్యలు చేపడుతున్నాము అని, నోటీసులు పలుమార్లు మైక్ తో అనౌన్స్మెంట్ చేశామని, తదుపరి పరిణామాలకు సంబంధిత వారే బాధ్యత వహించాలని స్పష్టం చేశారు.



# 23న సింగరేణి పరిరక్షణ సదస్సుకు హాజరుకానున్న హరీష్ రావు

**– సింగరేణి సంస్థలో జరుగుతున్న పరిణామాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్**
**– విజయవంతం చేయాలని పిలుపునిచ్చిన టి బి జి కె ఎస్ అధ్యక్షులు రాజిరెడ్డి**




**భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 19 (మనంప్రతినిధి):** ఈనెల 23న కొత్తగూడెం కమ్మ సేవా సమితిలో సింగరేణి పరిరక్షణ సదస్సు ఉంటుందని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి తెలిపారు. శుక్రవారం కొత్తగూడెం టీబీజీకేఎస్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడారు. సింగరేణి సంస్థలో జరుగుతున్న పరిణామాల పైన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఆ సదస్సులో ప్రజల ముందు ఉంచుతామని స్పష్టం చేశారు. మెడికల్ బోర్డు ఎప్పుడు పెడతారని, 15 నెలలుగా ఎందుకు పెట్టలేదని ప్రశ్నించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఎందుకు అమలు చేయలేదన్నారు. అలాగే జులై, నవంబర్, మే లో జరిగిన అడ్వైస్డ్ రివ్యూ బోర్డు రిపోర్టును ఎందుకు విడుదల చేయలేదని అడిగారు. మారుపేరుల సమస్యకు పరిష్కారం చూపుతారా..? 250 గజాల ఇళ్ల స్థలం ఇస్తారా లేదా..? రియంబర్స్మెంట్ ఉంటుందా లేదా అని పలు ప్రశ్నలు సంధించారు. 20 నుంచి 30 లక్షల వడ్డీ లేని రుణాలు ఇస్తారా లేదా అని అడిగారు. ఈ అన్ని అంశాలపై ఈనెల 23న కొత్తగూడెం కమ్మ సేవాసమితిలో మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తారని తెలియజేశారు. ఈ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ లో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీలు తక్కెళ్ళపల్లి రవీందర్రావు, తాత మధుసూదన్, జిల్లాలోని ఐదు నియోజకవర్గాల మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు హజారవుతారని చెప్పారు.

# సికిల్ సేల్ అనిమియా జాగ్రత్తలు

**ఐ టి డి ఏ ఏపీవో డేవిడ్ రాజు**



**అశ్వారావుపేట, జూన్ 19(మనం న్యూస్ ) :** ఆదివాసి గిరిజన గ్రామాలలో నివసిస్తున్న గిరిజనులకు ప్రాణాంతకమైన వ్యాధులు సికిల్ సేల్ అనీమియా, తల సేమియా మరియు ఇతర వ్యాధులు బారిన పడకుండ అప్రమత్తంగా ఉండి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకొని వైద్యుల సలహాలు, సూచనలు పాటించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ అన్నారు. ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ ఆదేశాల మేరకు శుక్రవారం నాడు అశ్వారావుపేట మండలం తిరుమలకుంట కొండరెడ్ల గ్రామంలో సికిల్ సెల్ ఎనీమియా నిర్ధారణ కొరకు ఏర్పాటుచేసిన మెడికల్ క్యాంపులో ఏడిఎంహెచ్వో తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన గ్రామస్తులకు కొన్ని సూచనలు చేస్తూ ఐటీడీఏ ద్వారా కొండరెడ్ల గిరిజన కుటుంబాల అభివృద్ధికై ఎన్నో పథకాలు ప్రవేశపెడుతున్నామని వాటిని సద్వినియోగం చేసుకొని వృద్ధిలోకి రావాలని, అలాగే చిన్న పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరు అన్ని రకాల వ్యాధి నిర్ధారణ టెస్టులు చేయించుకోవాలని ఎవరికైనా వ్యాధి నిర్ధారణ అయితే దానికి సంబంధించిన మందులు వాడి వ్యాధులు నయం చేసుకొని ఆరోగ్యంగా జీవించాలని అన్నారు తల సేమియా, సికిల్ సెల్ వ్యాధులు వయసు తేడా లేకుండా అందరికీ వాతావరణాన్ని బట్టి సోకుతుందని, చిన్నపిల్లల నుండి మొదలుకొని వృద్ధుల వరకు ప్రతి ఒక్కరు రక్త పరీక్షలు చేయించుకోవాలని, తల సేమియా, సికిల్ సెల్ వ్యాధులు ఉన్నట్లు నిర్ధారణ అయితే వైద్య సిబ్బంది ఆ గ్రామంలో మరి ఒకసారి ప్రత్యేక మెడికల్ క్యాంపులు నిర్వహించి గ్రామంలోని అందరికీ రక్త పరీక్షలు నిర్వహించి పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా గ్రామస్తులకు అవగాహన కల్పించాలని, దోమలు ప్రబలకుండా ఫాగింగ్ చేయాలని, ఇంటింటికి సికిల్ సెల్, తల సేమియా వ్యాధులకు గురికాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై గిరిజనులకు సంబంధిత వైద్య సిబ్బంది సూచించాలని అన్నారు. అలాగే గ్రామంలోని చిన్నారులకు, గర్భిణీ స్త్రీల పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. గిరిజన గ్రామాలలో ఉన్న పీహెచ్సీలలో సికిల్ సేల్ అనిమీయ మరియు ఇతర టెస్టులకు సంబంధించిన అన్ని పరికరాలు అందుబాటులో ఉంచి పీహెచ్సీ కి వచ్చే రోగులకు తప్పనిసరిగా తల సేమియా సికిల్ సెల్ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏడిఎంహెచ్వో సైదులు గ్రామ సర్పంచ్ కోర్స రాజేష్, ఉపసర్పంచ్ పానుగంటి శ్రీనివాసరావు, కార్యదర్శి కార్తీక్ మరియు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మనం




# అశ్వారావుపేట

అశ్వారావుపేట - దమ్మపేట - అన్నపురెడ్డిపల్లి - చంద్రుగొండ - ములకలపల్లి

## ముఖ్యమంత్రి సహాయనిధి సద్వినియోగంలో అశ్వారావుపేట మొదటి స్థానంలో ఉంది : ఎమ్మెల్యే జారె





**దమ్మపేట, జూన్ 19:(మనం న్యూస్ ) :** అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, హైదరాబాద్ తెలంగాణ సచివాలయంలోని ముఖ్యమంత్రి సహాయనిధి ( సి ఎం ఆర్ ఎఫ్) విభాగాన్ని సందర్శించిన అశ్వారావుపేట నియోజకవర్గంలోని అనారోగ్య బాధితుల నుంచి సేకరించిన ముఖ్యమంత్రి సహాయనిధి దరఖాస్తులను సంబంధిత అధికారులకు అందజేశారు. నియోజకవర్గంలోని పేద మధ్యతరగతి కుటుంబాలకు చెందిన బాధితులకు వైద్య ఖర్చుల భారం తగ్గేలా ముఖ్యమంత్రి సహాయనిధి మంజూరు ప్రక్రియను వేగవంతం చేసి అర్హులైన ప్రతి ఒక్కరికీ త్వరితగతిన ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఈ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అర్హత గల వారి వైద్య అవసరాలకు అండగా నిలుస్తోందని నియోజకవర్గ ప్రజలకు అవసరమైన సహాయం అందే వరకు తాను నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. అనంతరం నిమ్స్ ఆసుపత్రిని సందర్శించి చికిత్స పొందుతున్న నియోజకవర్గానికి చెందిన పలువురు రోగులను పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాల్సిందిగా ఆసుపత్రి వైద్యులకు సూచించారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**దమ్మపేట,జూన్ 19 (మనం న్యూస్) :** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ దేశ భవితకు దిక్సూచి అని,ఆయనను భావి భారత ప్రధానిగా చూడడమే యావత్ దేశ ప్రజల ఆకాంక్ష అని దమ్మపేట పట్టణ కేంద్రంలోని వైయస్సార్ విగ్రహం వద్ద భద్రాద్రి కొత్తగూడెం కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు,దమ్మపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కక్కిరాల రమేష్,పేర్కొన్నారు.రాహుల్ గాంధీ 56వ జన్మదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం వేడుకలు ఘనంగా జరిగాయి. దమ్మపేట మండల అధ్యక్షులు కక్కిరాల రమేష్,డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు చీకటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో దమ్మపేట మండలం ముఖ్య నాయకులు, కార్యక ర్తలు భారీ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో చిన్నంశెట్టి యుగంధర్, పగడాల రాంబాబు,దమ్మపేట టౌన్ ప్రెసిడెంట్ చిన్నంశెట్టి చిట్టిబాబు, చిలక శీను,అన్నవరపు నాగేంద్ర, ముస్లిం మైనార్టీ మండల నాయకులు ఎస్కే రఫీ,ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఐటిడిఏ నిధులు ద్వారా గ్రంధాలయం భవనం నిర్మాణం

### – కృతజ్ఞతలు తెలిపిన దమ్మపేట ప్రజలు



**దమ్మపేట,జూన్ 19 (మనం న్యూస్) :** దమ్మపేటలో గ్రంధాలయం భవన నిర్మాణానికి ఐటిడిఏ నిధుల ద్వారా 35 లక్షల అడ్మిషన్ శాంక్షన్ ఇచ్చినందుకు కృషిచేసిన అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ,కి అలాగే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంధాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు,కి దమ్మపేట ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలుపుతు ధన్యవాదాలు తెలియజేసిన దమ్మపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కక్కిరాల రమేష్,అత్తులూరి వెంకట్రామారావు, టౌన్ అధ్యక్షులు చిన్నశెట్టి చిట్టిబాబు,చిన్న శెట్టి యుగంధర్, సర్పంచ్ పగడాల రమాదేవి, పగడాల రాంబాబు, చిన్నశెట్టి గోపి, ఉపసర్పంచ్ శ్రీను, తదితరులు ఉన్నారు.

## పామాయిల్ రైతుల ఆత్మీయ సమ్మేళనం

### – హాజరుకానున్న మంత్రి తుమ్మల

### – మంత్రి తుమ్మలను ఘనంగా సన్మానించనున్న పామాయిల్ రైతులు



**దమ్మపేట,జూన్ 19(మనం న్యూస్) :** దమ్మపేట మండలం మల్కారం గ్రామంలో పార్టీలకు అతీతంగా మల్కారం గ్రామ ప్రజలు, పామాయిల్ రైతుల ఆత్మీయ సమ్మేళనాన్ని జరపనున్నారు. ఈనెల 21వ తేదీన అనగా ఆదివారం ఉదయం 11 గంటలకు జరిగే ఈ సమావేశానికి పామాయిల్ లెజెండ్,రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు,ముఖ్య అతిథిగా హాజరవుతున్నారు. ఈ సందర్భంగా తుమ్మల రాజకీయ రంగ ప్రవేశం చేసి 40 సంవత్స రాలు పూర్తయిన సందర్భంలో మంత్రి తుమ్మలను ఘనంగా సన్మానించటం జరుగుతుందని ఆయిల్ ఫామ్ రైతులు తెలియజేశారు. కాబట్టి దమ్మపేట మండల పామాయిల్ రైతులు ప్రజలు తుమ్మల అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల ప్రజలకు మల్కారం ఆయిల్ ఫామ్ రైతు నాయకులు పిలుపునిచ్చారు.

# పేటలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**అశ్వారావుపేట,, జూన్ 19(మనం న్యూస్ ) :** అశ్వారావుపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏఐసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిన్నం శెట్టి సత్యనారాయణ, అశ్వారావుపేట మున్సిపాలిటీ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ శ్రేణులు అశ్వారావుపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నాయకులు ప్రజాస్వామ్య పరిరక్షణకు రాహుల్ గాంధీ కృషి అభినందనీయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏఐసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. అశ్వారావుపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిన్నం శెట్టి సత్యనారాయణ, అశ్వారావుపేట మున్సిపాలిటీ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు గౌసుద్దీన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేసి పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు రాహుల్ గాంధీ దేశ రాజకీయాల్లో పోషిస్తున్న పాత్రను కొనియాడుతూ ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ దేశ ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడే నాయకుడిగా రాహుల్ గాంధీ ప్రత్యేక గుర్తింపు పొందారని అన్నారు. అశ్వారావుపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలని ఈ సందర్భంగా నాయకులు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ మరింత బలోపేతం అయ్యేలా కృషి చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మండల, పట్టణ, గ్రామ కమిటీ సభ్యులు, యువజన కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్‌యూఐ ప్రతినిధులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రాహుల్ గాంధీ జన్మదిన వేడుకల సందర్భంగా క్యాంపు కార్యాలయం కాంగ్రెస్ జెండాలు, బ్యానర్లతో అలంకరించబడగా పార్టీ శ్రేణులు ఉత్సాహంగా నినాదాలు చేస్తూ వేడుకలను విజయవంతం చేశారు.

చివరిగా రాహుల్ గాంధీ మంచి ఆరోగ్యంతో, దీర్ఘాయుష్షుతో ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. దేశ ప్రజల ఆశయాలకు అనుగుణంగా ఆయన నాయకత్వం మరింత బలపడాలని కోరుతూ కార్యక్రమం ముగిసింది. కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేసి పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు రాహుల్ గాంధీ దేశ రాజకీయాల్లో పోషిస్తున్న పాత్రను కొనియాడుతూ ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. భారత్ జోడో యాత్ర, భారత్ జోడో న్యాయ యాత్రల ద్వారా దేశ ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమై వారి సమస్యలను తెలుసుకుని కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లిన నాయకుడు రాహుల్ గాంధీ అని కొనియాడారు. సామాన్య ప్రజల గొంతుకగా పార్లమెంట్‌లో ఆయన చేస్తున్న పోరాటం దేశ ప్రజలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. సామాజిక న్యాయం, సమానత్వం, సెక్యులరిజం మరియు ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఆయన నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను గ్రామస్థాయి వరకు తీసుకెళ్లడంలో రాహుల్ గాంధీ కీలక పాత్ర పోషిస్తున్నారని నాయకులు తెలిపారు. యువతకు రాజకీయాల్లో అవకాశాలు కల్పించడం, మహిళా సాధికారతకు ప్రాధాన్యత ఇవ్వడం, రైతుల సంక్షేమం కోసం పోరాడడం వంటి అంశాల్లో ఆయన చూపుతున్న నిబద్ధత ప్రశంసనీయమని అన్నారు.

అశ్వారావుపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలని ఈ సందర్భంగా నాయకులు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ మరింత బలోపేతం అయ్యేలా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మండల, పట్టణ, గ్రామ కమిటీ సభ్యులు, యువజన కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్‌యూఐ ప్రతినిధులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మనం



# భద్రాచలం

భద్రాచలం - దుమ్ముగూడెం

## కలెక్టర్ సార్....

- ఏరియా వైద్యశాల పరిస్థితి ఏమిటి....!
- సర్జన్ లేకుండా వైద్య సేవలా...?
- అత్యవసర వైద్య సేవలు పరిస్థితి ఏమిటి....?

**భద్రాచలం, జూన్ 19 (మనం న్యూస్):** భద్రాచలం ఏరియా వైద్యశాలలో సర్జన్ బదిలీ కావడంతో, ఇప్పుడు అత్యంత వైద్య సేవలు పరిస్థితి ఏమిటి....?అని ఏజెన్సీ వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భద్రాచలం ఏరియా వైద్యశాల 4 రాష్ట్రాలకు పెద్దదిక్కుగా ఉంది. నిత్యం ఇక్కడ ఓపి వందల సంఖ్యలో ఉంటుంది. చతిస్గడ్, ఒరిస్సా, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో బాధితులకు ఎమర్జెన్సీ వైద్యం అయితే భద్రాచలం ఏరియా వైద్యశాలకు పేషెంట్లు తరలిస్తారు. ఇక్కడ ఉన్న ఏకైక సర్జన్ చేసే వైద్యుడు ఇది వలె సాధన బదిలీపై మణుగూరు బదిలీ జరిగింది. భద్రాచలం ఏరియా వైద్యశాలలో ఉన్న ఒక్క సర్జన్, ఇప్పుడు అందుబాటులో లేకపోవడంతో అత్యవసర చికిత్స కోసం వచ్చే రోగులు పరిస్థితి ఏమిటని ఆందోళనలో ప్రజలు ఉన్నారు.

**గుండాల సంఘటనతో భయంతో భద్రాచలం ఏజెన్సీ ప్రజలు...**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గుండాల (మం) శంభుని గూడెం లో ఈనెల 13వ తేదీన మృతి చెందిన వనజ అనే గర్భిణీ వైద్యుల నిర్లక్ష్యానికి బలైన రెండు ప్రాణాలు బలైనవి. అని ఆ ప్రాంతంలో ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. ఆమె మృతదేహం దహనానంతరం చితా బస్వంలో కత్తెర లభ్యం అయిందని కుటుంబ సభ్యులు ఆరోపిస్తుండగా ,సర్జరీ జరగలేదు అంటున్న వైద్యులు..వైద్యులు సరైన సమయంలో వైద్యం అందించకపోవడం వలన రెండు ప్రాణాలు గాల్లో కలిశాయి, సరేనా వైద్యం అందితే తల్లి, బిడ్డ క్షేమంగా ఉండేవారని జిల్లా వ్యాప్తంగా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.




**ఏరియా వైద్యశాలలో సర్జరీలు పరిస్థితి ఏమిటి....!**

భద్రాచలం ఏరియా వైద్యశాలకు నాలుగు రాష్ట్రాల రోగులు వస్తూ ఉంటారు. వీరిలో ఎక్కువ శాతం గర్భిణి స్త్రీలు, రోడ్డు యాక్సిడెంట్లు ఎక్కువగా జరుగుతుంటాయి. ఎమర్జెన్సీ సమయంలో సర్జరీలు చేయాలంటే,సర్జన్ (ఆపరేషన్ చేసే వైద్యులు) లేకుండా ఎలా సాధ్యం అని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే భద్రాచలం ఏరియా వైద్యశాలలో ఉండాల్సిన సిబ్బంది కంటే తక్కువగా ఉన్నారు. ఉన్న ఒక సర్జన్ కూడా బదిలీ కావడంతో, భద్రాచలం ఏరియా వైద్యశాల పరిస్థితి ఏంటని చర్చ జరుగుతుంది. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ గారు దృష్టి సారించి భద్రాచలం ఏరియా వైద్యశాలలో సర్జన్ ని నియమించాలని ప్రజలు కోరుతున్నారు.

## గ్రీన్ భద్రాద్రి నూతన కార్యవర్గం ఎన్నిక

### భద్రాచలాన్ని హరితవనంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

**భద్రాచలం, జూన్ 19 (మనం న్యూస్):** పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా పనిచేస్తున్న గ్రీన్ భద్రాద్రి సంస్థ 14వ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకుంది. సంస్థ అధ్యక్షుడిగా ఆర్. రామకృష్ణారెడ్డి, కార్యదర్శిగా భుక్యా రంజిత్ నాయక్, కోశాధికారిగా ఉప్పాడ రాంప్రసాద్ రెడ్డి ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా డాక్టర్ కృష్ణ ప్రసాద్, వీరయ్య, మహిళా విభాగం జాయింట్ కార్యదర్శిగా లక్ష్మీ సావిత్రి, పీఆర్ఓగా సంపత్, లీగల్ అడ్వైజర్గా రామరాజు తిరుమలరావు నియమితుల య్యారు. హార్టికల్చర్ అడ్వైజర్లుగా లయన్స్ డాక్టర్ గొల్ల భూపతిరావు, కామిశెట్టి కృష్ణ (పార్క్ కృష్ణ) బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు హాజరయ్యారు. గౌరవ అతిథులుగా భద్రాచలం సర్పంచ్ పూనెం కృష్ణదొర, పట్టణ ప్రముఖులు యోగి సూర్యనారాయణ, పాకాల దుర్గాప్రసాద్, భగవాన్ స్వీట్స్ అధినేత శంకర్, పల్లంటి దేశప్ప, క్వెస్ట్ రాజారెడ్డి, చిట్టి లలిత, డాక్టర్ గొల్ల భూపతిరావు, ఉమాశంకర్ నాయుడు, పార్క్ కృష్ణార్జునరావు, బొలిశెట్టి రంగారావు, చింతిరియాల రవికుమార్, పరమి సోమశేఖర్, సోమరులు శ్రీనివాసరావు, జక్కిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## నూతన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే

**భద్రాచలం, జూన్ 19( మనం న్యూస్ ):** విద్యుత్ శాఖ సమ్మర్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా శుక్రవారం విద్యుత్ శాఖ తరపున భద్రాచలం పట్టణంలో ఇండస్ట్రీయల్ ఏరియాలో వోల్టేజ్ సమస్య తీర్చడం కోసం నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ను ఓపెన్ చేయడానికి భద్రాచలం డిఇ కే జీవన్ కుమార్ అధ్యక్షతన ముఖ్యఅతిథిగా పాల్గొన్నటువంటి భద్రాచలం శాసనసభ్యులు తెల్లశీ వెంకటరావు చేతుల మీదుగా ట్రాన్స్ఫర్ ఓపెన్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి భద్రాచలం సర్పంచ్ పూనం కృష్ణ దొర, ఉప సర్పంచ్ , వార్డ్ మెంబర్లు పార్టీ నాయకులు,విద్యుత్ శాఖ ఎడిఇ నరసింహారావు, ఏఈ రాజారావు, వెంకట్ రాజు, రామకృష్ణ, ఉదయ, రత్నకుమార్,త్రినాద్ రెడ్డి,కలీం, శంకర్, యుగంధర్,ఇతర సిబ్బంది పాల్గొనడం జరిగింది...



## ఎకరానికి 30 లక్షలు పరిహారంగా చెల్లిస్తే అంగీకారమే

– సీతమ్మ సాగర్ భూనిర్వాసిత రైతులు – ఎకరానికి రూ 15.75000 పరిహారం : సబ్ కలెక్టర్

**దుమ్ముగూడెం జూన్ 19 (మనం న్యూస్):** సీతమ్మ సాగర్ ప్రాజెక్ట్ కరకట్టల కోసం పర్ణశాల నారాయణపురం రెవెన్యూ గ్రామాలలో మూడవ విడత భూ సేకరణలో రైతుల నుండి అభిప్రాయాలు తెలుసుకోవడానికి పర్ణశాల గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలు సర్పంచ్ వాగే ఖాదర్ బాబు అధ్యక్షతన భూ నిర్వాసితుల గ్రామసభ జరిగింది. ఈ గ్రామసభలు ముందుగా అధికారులు మూడో విడత భూసేకరణలో పర్ణశాల రెవెన్యూ గ్రామంలో 65 మంది రైతులు నారాయణపురం రెవెన్యూ గ్రామాలలో 25 మంది రైతులు కోల్పోతున్న భూములు రైతుల వివరాలను ప్రకటించారు. కోల్పోతున్న భూముల వివరాలలో గాని సర్వే నెంబర్లలో గాని, విస్తీర్ణంలో గాని, పేర్లు మార్పులో గాని ఇతరత్రా ఏమైనా అనుమానాలు ఉంటే గ్రామసభలో అభ్యంతరాలు తెలపాలని నిర్వాసితులకు సూచించారు. అనంతరం భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట మాట్లాడుతూ భూములు కోల్పోతున్న రైతులకు ఎకరానికి 15.75000 చెల్లించేందుకు సుముఖంగా ఉన్నట్లు ప్రభుత్వ నిర్ణయాన్ని ఆయన తెలియజేశారు. అయితే రైతులు దీనికి సుముఖత వ్యక్తం చేయలేదు. ఏడాదికి రెండు పంటలు పండే సారవంతమైన భూములు కోల్పోతున్నామని ఈ కొద్దిపాటి భూముల లోనే వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తూ వస్తున్నామని ఆ భూమే లేకుంటే మా బ్రతుకులు అగాధమేనని కనీసం ఎకరాకు 30 లక్షల రూపాయలు పరిహారంగా చెల్లిస్తే రైతులకు కొంత న్యాయం జరుగుతుందని సబ్ కలెక్టర్ కి విజ్ఞప్తి చేశారు. పరిహారం తీసుకుని తమ డిమాండ్ మేరకు న్యాయపరంగా పోరాడవచ్చు అని రైతులకు సూచించిన సబ్ కలెక్టర్ రైతులు తెలిపిన అభిప్రాయాన్ని ప్రభుత్వ నికి నివేదిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా భూ నిర్వాసిత రైతులు సీతమ్మ సారక్క సాగర్ ప్రాజెక్టు నిర్మాణంలో కోల్పోతున్న భూములకు ఎకరాకు 30 లక్షల రూపాయలు నష్టపరిహారంగా చెల్లించాలని కోరుతూ వినతి పత్రాన్ని సబ్ కలెక్టర్ సమర్పించారు.





ఈకార్యక్రమంలో తహాసీల్దార్ అశోక్ కుమార్, డిప్యూటీ తహసిల్దార్ భరణి బాబు ఆర్.ఐ.లు నరసింహారావు,,కల్లూరి వెంకటేశ్వరరావు, జిపిఓ నరసింహారావు, గ్రామ పంచాయతీ కార్యదర్శి సురేష్,సీతమ్మ సాగర్ ప్రాజెక్టు భూ నిర్వాసితుల చర్ల, దుమ్ము గూడెం మండలాల అధ్యక్షులు కొమురం దామోదర రావు, నరసింహాచార్యు లు,,ఈటెబాబు,,ముక్కెర నాగమణి,,చాట్ల నాగమణి,ఈశ్వరి,తదితర రైతులు పాల్గొన్నారు.

## చర్లలో ఈదురుగాలుల బీభత్సం

– లేచిపోయిన ఇంటిపై కప్పు – నిలిచిన విద్యుత్ సరఫరా – తప్పున పెను ప్రమాదం





**చర్ల, జూన్ 19 (మనం న్యూస్) :** చర్లలో శుక్రవారం రాత్రి ఈదురు గాలులు బీభత్సం సృష్టించింది. గాలుల దాటికి పోలీస్ స్టేషన్ సమీపంలోని ఒక ఇంటి రేకుల పైకప్పు లేచి ప్రదాన రహదారిపై పడింది. ఆ సమయంలో రహదారిపై ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. భారీ ఇంటి పైకప్పు కావడంతో రాకపోకలు నిలిచిపోయాయి. విద్యుత్ స్థంబాలు విరిగి పడటంతో రాత్రంతా సరఫరా నిలిచిపోయింది. సిఐ రాజువర్మ, ఎస్ఐ నర్సిరెడ్డి లు హుటాహుటిన సిబ్బందితో అక్కడకు చేరుకుని సహాయ చర్యలను చేపట్టారు. ఈ మార్గంలో తాత్కాలికంగా రాకపోకలను నిలిపివేసారు. కాగా మండల వ్యాపితంగా శుక్రవారం రాత్రి ఈదురు గాలులలో కూడిన వర్షం కురవడంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది.

# ఘనంగా రాహుల్ జన్మదిన వేడుకలు





**చర్ల, జూన్ 19 (మనం న్యూస్) :** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ప్రదాన ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ 56 వ జన్మదిన వేడుకలు శుక్రవారం చర్లలో సీనియర్ కాంగ్రెస్ నాయకుల ఆద్వర్యంలో ఘణంగా నిర్వహించారు. సీనియర్ నాయకులు ఇర్రంకి ఉదయప్రభాకర్, బందారు రామకృష్ణ, చీమకుర్తి వీరభద్రం, మార్కెట్ కమిటీ చైర్మన్ ఇర్ప శ్రీనివాసరావు నేతృత్వంలో కేక్ చేసి సంబురాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు రాహుల్ చేస్తున్న కృషి ప్రశంసనీయమని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ, సామాజిక న్యాయం, యువత అభ్యున్నతి, ప్రజా సంక్షేమం కొరకు ఆయన చేస్తున్న కృషి మరువలేనిది అన్నారు. ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతూ దేశ రాజకీయాలలో తనదైన ముద్ర వేస్తున్నారని ప్రశంసించారు. రాహుల్ ను దేశ ప్రదానిని చేసే వరకు ప్రతికార్యకర్త శక్తివంచనలేకుండా కృషిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు జవ్వాది రవికుమార్, లింగాపురం సర్పంచ్ గగులోత్ మంగ, చర్ల ఉప సర్పంచ్ కాపుల కృష్ణార్జున్ రావు, మేడిచర్ల వీరకుమార్, సుందరి సురేష్, నేదూరి సత్యనారాయణ, ఆవుల విజయభాస్కరరెడ్డి, బోరా పెద్దిరెడ్డి, అలవాల బాలు, ఆవుల శ్రీనివాసరావు, గూడపాటి రామకృష్ణ, ఆవుల బాబూరావు, పటేల్ వెంకటేశ్వరరావు, దోమల రవికాంత్, కోట రత్నాజి, విస్సా నాగభూషణం, పరిటాల సంతోష్, లక్ష్మణ్ రావులతో పాటు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# కలసికట్టుగా పనిచేది రాహుల్‌ను ప్రధానిని చేద్దాం

## – టిపిసిసి ప్రదాన కార్యదర్శి దుర్గాప్రసాద్





**చర్ల, జూన్ 19 (మనం న్యూస్) :** ప్రతిపక్షనేత, దేశంలోని బిజేపి ప్రభుత్వ విదానాలకు వ్యతిరేకంగా అలుపెరుగని పోరాటం చేస్తున్న రాహుల్ గాంధీ ప్రదాని అయ్యే వరకు కార్యకర్తలంతా అలుపెరగకుండా కృషి చేయాలని టిపిసిసి ప్రదాన కార్యదర్శి నల్లపు దుర్గాప్రసాద రావు పిలుపునిచ్చారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయ్ నాయుడు ఆధ్వర్యంలో అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీపీసీసీ జనరల్ సెక్రటరీ నల్లపు దుర్గాప్రసాద్, డిసిసి ఉపాధ్యక్షులు చీమలమర్రి మురళీ కృష్ణ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాహుల్ గాంధీ ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ, సామాజిక న్యాయం, యువత సాధికారత మరియు దేశాభివృద్ధికి చేస్తున్న కృషిని కొనియాడారు. ఈ సందర్భంగా రాహుఇ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. కార్యకర్తలు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమం అనంతరం కేక్ కట్ చేసి, మిఠాయిలు పంపిణీ చేశారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు లంక రాజు, ఆవుల పుల్లారావు ,కాపుల నాగరాజు, మేడబత్తిన మనోహర్, కుంజా చంటి, మేడబత్తిన వాసు, పోట్రు బ్రహ్మానంద రెడ్డి, పొగాకు సత్తిబాబు, వర్ష సూరిబాబు, చిని గిరి సుధాకర్, కర్రీ సంతోష్ రావు, కాయం శ్రీనివాస్ రావు, గొంది లీలా ప్రసాద్, వీరభద్రం, రవికుమార్, సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆదివాసీ హక్కుల సభను జయప్రదం చేయండి

## – తుడుందెబ్బ రాష్ట్ర నాయకులు వాసం



**చర్ల, జూన్ 19 (మనం న్యూస్) :** మండలంలోని సుబ్బంపేట గ్రామ పంచాయతీ పరిధిలోని ఎదిరగుట్టల వద్ద ఈ నెల 21 వ తేదీన జరగనున్న ఆదివాసీ హక్కుల సభను జయప్రదం చేయాలని తుడుందెబ్బ సీనియర్ నాయకులు వాసం ముసలయ్య విజ్ఞప్తి చేసారు. శుక్రవారం సుబ్బంపేట గ్రామ సర్పంచ్ కాక సత్యనారాయణ, పెద్దలతో సభ విజయవంతంపై చర్చించారు. జూన్ 21 ఆదివారం జరిగే ఆదివాసీ హక్కులు చట్టాల అవగాహన సభను జయప్రదం చేయాలనీ, ఏజెన్సీ మండలం ఏటూరునాగారం నగరం నడి బొడ్డున ఆదివాసీ మహిళలను అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని ఖండించారు. 5 వ షెడ్యూల్ ఏరియా లో ఆదివాసీ మనుగడపై గిరిజనేతరులు చేస్తున్న దాడులను వివరించారు. ఏజెన్సీ లో గిరిజనేతరులకు ఎటువంటి హక్కు లేకున్నా ప్రభుత్వ భూములను సైతం స్వాదీనం పరుచుకుంటుంన్నారని తెలిపారు. ఇటువంటి విషయాలు ఆదివాసీ జాతికి తెలియపోవడం వల్లనే ఆదివాసీ జాతి వెనకపడుతోందన్నారు. భవిష్యత్ లో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండాలంటే ప్రతి గూడెం, ప్రతి ఇంటి నుండి ఉద్యమకారులు తయారుకావాలని పిలుపునిచ్చారు. ఇలా జరగాలంటే తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు మైపతి అరుణ్ కుమార్ బాటలో నడవాలి అన్నారు. ఈ అవగాహన సదస్సుకు ముఖ్య అతిదిగా డాక్టర్ మైపతి అరుణ్ కుమార్ హాజరయి ఆదివాసీ హక్కులు, చట్టాలపై వివరించనున్నట్లు తెలిపారు. ఈ సదస్సుకు ఆదివాసీలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ కాక సత్యనారాయణ, ఆదివాసీ సీనియర్ నాయకులు కుర్సం రాంబాబు, గ్రామ పెద్దలు లక్ష్మయ్య, యువ నాయకులు పూనెం వరప్రసాద్, శ్యామల తరుణ్, ఇర్ప అరుణ్, ఇర్ప తేజ్, ఇర్ప సాయి తదితరులు పాల్గొన్నారు.

# మనం



# చర్ల

చర్ల మేజర్ పంచాయతీ - చర్ల మండలం

# సుబ్బంపేటలో అంగన్‌వాడీ బడిబాట



**చర్ల, జూన్ 19 (మనం న్యూస్) :** మండలంలోని సుబ్బంపేట అంగన్‌వాడీ కేంద్రం ఆద్వర్యంలో శుక్రవారం అమ్మమాట అంగన్‌వాడీ బడిబాట కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ కాక సత్యనారాయణ, అంగన్‌వాడీ సూపర్ వైజర్ బందా స్వరూపరాణి ఆద్వర్యంలో తల్లిదండ్రులు, యువకులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపిచి పౌష్టికాహారం పొందాలని సూచించారు. గర్భిణిలు, బాలింతలకు అందిస్తున్న సేవలను వివరించారు. అనంతరం నషా ముక్తా భారత్ అభియాన్ కార్యక్రమంలో బాగంగా డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. డక్స్ వినియోగానికి వ్యతిరేకంగా యువతతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి సర్వేశ్వరావు, అంగన్‌వాడీ టీచర్ నాగమణి, సహాయకురాలు లక్ష్మి, గ్రామస్తులు విశాలి, సీతారత్నం, సుబ్బలక్ష్మి, కృప భవాణి, నాగభవాణి, రామక్క, సాయి, భరత్, రవీంద్ర, శ్రీరామ్, ఆశా కార్యకర్త సమ్మక్క పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యను సద్వినియోగ పరుచుకోండి

## – ప్రధానోపాధ్యాయుడు రవికుమార్





**చర్ల, జూన్ 19 (మనం న్యూస్) :** ప్రభుత్వ పాఠశాలలో అందిస్తున్న విద్యను తల్లిదండ్రులు సద్విని యోగం చేసుకుని తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించా లని మండలంలోని చిన్నమిడిసిలేరు ప్రాదమిక పాఠశాల ప్రదానోపాద్యా యుడు ఎస్ ఎస్ ఎస్ రవికుమార్ కోరారు. పాఠశాలలోని విద్యార్థుల కు ప్రభుత్వం అందచేసిన ఉచిత నోట్ పుస్తకాలు, పాఠ్యపుస్తకా లను శుక్రవారం పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమం కొరకు అనేక సౌకర్యాలను కల్పిస్తోందని వివరించారు. పేద విద్యార్థుల కొరకు ఉచితంగా పాఠ్య, నోట్ పుస్తకాలను అందచేస్తోందని తెలిపారు. ఆకలితో ఇబ్బంది పడకుండా వారానికి మూడు రోజుల పాటు కోడిగుడ్డుతో పాటు ప్రతిరోజూ మద్యాహ్న భోజనం అందచేస్తున్న విషయాన్ని గుర్తుచేసారు. అర్హులయిన ఉపాద్యాయులచే నాణ్యమైన విద్య, విశాలమైన తరగతి గదులలో విద్యా భోదన చేస్తున్నందున ఈ అవకాశాన్ని తల్లిదండ్రులు, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేసారు. కార్యక్రమంలో ఉపాద్యాయులు కే రజని, కే చంద్రకళ, పి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ బిల్లులను విడుదల చేయాలి

## – బిఆర్ఎస్ మండల కన్వీనర్ తాతారావు డిమాండ్



**చర్ల, జూన్ 19 (మనం న్యూస్) :** మండలం లోని ఇందిరమ్మ చివరి దశ బిల్లులు వెంటనే విడుదల చేయాలీ బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ దొడ్డి తాతారావు డిమాండ్ చేసారు. బిల్లులను సకాలంలో చెల్లించకపోవడంతో లబ్ధిదారులు అప్పుల ఊబిలో కూరుకు పోయారన్నారు. బిల్లుల చెల్లింపులో ప్రభుత్వ నిర్లక్ష్యంపై ప్రజలు ఆగ్రహంతో ఉన్నారని తెలిపారు. సొంత ఇంటి కళను సాకారం చేసుకునేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారుల ఆశలు ప్రభుత్వ నిర్లక్ష్యంతో అడుగంటుతున్నాయని తెలిపారు. మండలంలోని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చివరి దశకు చేరుకున్నా, బిల్లుల విడుదలలో జాప్యం కారణంగా వందలాది కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేసారు. ఇళ్ల నిర్మాణం చివరి దశ నిర్మాణం కొరకు లబ్దిదారులు బయట అప్పులు తీసుకొని నిర్మాణం పూర్తి చేసుకున్నారని, నిర్మాణం పూర్తయ్యి 4 నెలలు గడుస్తున్నప్పటికీ చివరి విడత బిల్లు పడకపోవడం వల్ల లబ్దిదారులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. ఇల్లు వచ్చిన సంతోషం లబ్దిదారులలో కనపడటం లేదని, అప్పులు కట్టలేక తీవ్ర మనోవేదనకు గురియవుతున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మరియు అధికారులు వెంటనే జోక్యం చేసుకుని పెండింగ్‌లో ఉన్న ఇళ్ల బిల్లులన్నీ తక్షణమే విడుదల చేయాలని మండల కమిటీ తరుపున డిమాండ్ ఆయన డిమాండ్ చేసారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

### – భారీగా హాజరైన కార్యకర్తలు నాయకులు





**మణుగూరు, జూన్ 19(మనం న్యూస్):** పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు, భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కలిసి కేక్ కట్ చేసి రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. నాయకులు మాట్లాడుతూ, దేశ ప్రజల హక్కుల పరిరక్షణ, రాజ్యాంగ విలువల కాపాడటం, సామాజిక న్యాయం సాధన, యువతకు ఉపాధి అవకాశాల కల్పన, రైతుల సంక్షేమం కోసం రాహుల్ గాంధీ నిరంతరం పోరాడుతున్నారని కొనియాడారు. ప్రజల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ వారి గొంతుకగా నిలుస్తున్న నాయకుడిగా దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీసిద్ధాంతాలను,రాహుల్ గాంధీ ఆశయాలను గ్రామ గ్రామాన తీసుకెళ్లి పార్టీని మరింత బలోపేతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మణుగూరు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పీరినాకి నవీన్, టౌన్ అధ్యక్షులు బోనగిరి శివ సైదులు,జిల్లా ప్రధాన కార్యదర్శి పొలామూరి రాజు, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కూరపాటి సౌజన్య, మైనార్టీ అధ్యక్షులు రహీమ్ పాషా, సర్పంచ్ లు కలబోయినా మాధవరావు, జగిడి ప్రసాద్, ఉపసర్పంచ్ గాండ్ల సురేష్, వార్డు సభ్యులు మానస, కృష్ణవేణి, సినియర్ నాయకులు కూచుపూడి బాబు,కుర్రం రవి, తుపూడి శ్రీను, సిరపు గణేష్ రెడ్డి,ఎస్కే అబ్దుల్లా, డైరెక్టర్ గుండగని నాగేశ్వరరావు, చప్పిడి సుబ్రమన్యం,తమ్మిశెట్టి సాంబ, బత్తుల శ్రీను, సలీమ్, మాధురి స్వరూప, శ్యామల, మంగ, అనిత, నాగమణి నర్సింహారావు, బిక్షం, రవి, అప్పారావు, బూర్గుల నర్సయ్య, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

## నెల్లిపాక బంజర పాఠశాలను సందర్శించిన ఎంపీడీఓ



**అశ్వాపురం, జూన్ 19 (మనం న్యూస్) :** పాఠశాలలు పునః ప్రారంభమైన నేపథ్యంలో ఎంపీడీఓ ముత్యాలరావు శుక్రవారం నెల్లిపాక బంజర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులతో హైస్కూల్ స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. అక్కడి విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. చదువు మీ జీవితాలతో పాటు, మీ కుటుంబాల, సమాజం యొక్క స్థితిగతులను మారుస్తుందని, ఉన్నత లక్ష్యాలతో ఇష్టపడి చదవాలని సూచించారు. విద్యకు పెద్దపీట వేస్తున్న ప్రభుత్వ పాఠశాలలోనే మీ పిల్లను చేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు.

## గిరిజన గ్రామాల అభివృద్ధికి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది: సీఐ వెంకటేశ్వరరావు





**కరకగూడెం, జూన్ 19(మనం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కరకగూడెం మండలంలోని అంగారిగూడెం గుత్తికోయ గ్రామంలో నిర్వహించిన కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాంలో ఏడూళ్ల బయ్యారం సీఐ వి. వెంకటేశ్వరరావు మాట్లాడారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ. గిరిజన గ్రామాల ప్రజల సమస్యలను తెలుసుకుని వారికి అవసరమైన సహాయాన్ని అందించేందుకు పోలీస్ శాఖ తరఫున కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాంలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజలకు, పోలీసులకు మధ్య స్నేహపూర్వక సంబంధాలు మరింత బలోపేతం కావాలన్నారు. గ్రామస్తులకు 50 సోలార్ లైట్లు, విద్యార్థులకు 50 పలకలు, స్లేట్ పెన్సిళ్లను అందజేయడం జరిగిందని తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. ప్రజల భద్రత, సంక్షేమం కోసం పోలీసులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని, ఏ సమస్య ఉన్నా పోలీసులను సంప్రదించాలని సీఐ వెంకటేశ్వరరావు కోరారు. ఈ కార్యక్రమంలో కరకగూడెం ఎస్సై పీవీఎన్ రావు, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీడలు వ్యక్తుల మధ్య స్నేహభావాన్ని పెంపొందిస్తాయి..

### ముగిసిన ఆళ్లపల్లి ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్... –విజేత ఆళ్ళపల్లి పోలీస్ టీం..



**ఆళ్ళపల్లి, జూన్ 19 (మనం న్యూస్):** క్రీడలు వ్యక్తుల మధ్య స్నేహభావాన్ని పెంపొందిస్తాయని ఆళ్లపల్లి ఎస్ఐ ఎం సోమేశ్వర అన్నారు. ఆళ్లపల్లి మండల కేంద్రంలో గత పది రోజులుగా నిర్వహించిన మూడు మండలాల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ శుక్రవారంతో ముగియడంతో విజేతలకు బహుమతుల అందజేసే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండేందుకు క్రీడలు దోహదపడతాయని, క్రీడల్లో రాణిస్తున్న క్రీడాకారులు జిల్లా, రాష్ట్ర స్థాయిలో సైతం రాణించేలా సన్నద్ధం కావాలన్నారు. క్రీడాకారులు గెలుపు ఓటమితో సంబంధం లేకుండా ఆటపై దృష్టి పెట్టాలని ఒకరోజు ఓడిపోయినప్పటికీ ప్రయత్నిస్తే మరల తిరిగి గెలవవచ్చని సూచించారు. ఈ ఆళ్లపల్లి ప్రీమియర్ లీగ్ టోర్నమెంట్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచి విజేత గా నిలిచిన జట్టు ఆళ్ళపల్లి పీసీ టీం కు నగదు రూ. 15000/–లు షీల్డ్ ను షేక్ ముస్తాఖ్ హుస్సేన్, రేసు ఎల్లయ్య అందజేశారు. పండగపుగా నిలిచిన ఆళ్ళపల్లి ఏ టీం కు ఆర్.ఎం.పీ ఎండీ.నయీమ్ నగదు రూ. 10000/–లు షీల్డ్ ను అందజేశారు. అదేవిధంగా రన్నర్, విన్నర్ జట్లకు షీల్డ్ లను ఎస్సై సోమేశ్వర్, ప్రముఖ వ్యాపారస్తులు గౌరిశెట్టి శ్రీనివాసరావు, బూరుగడ్డ రాములు, నరెడ్ల వెంకన్న, కె.సుధాకర్ అందజేశారు. ఈ టోర్నమెంట్ విజయవంతం కావడానికి కృషిచేసిన ఈ ఎండి ఖలీల్, పఠాన్ నయీమ్ లను స్థానిక ఎస్సై, వ్యాపారస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు, క్రీడా ఔత్సాహికులు పాల్గొన్నారు.

## రైతులకు సకాలంలో ఎరువులు అందించాలి

### – సీపీఎం మండల కార్యదర్శి సత్రపల్లి సాంబశివరావు



**మణుగూరు, జూన్ 19(మనం న్యూస్):** సిపిఎం మణుగూరు మండల కమిటీ సమావేశం కామ్రేడ్. దామల్ల లెనిన్ బాబు అధ్యక్షతన సమావేశం జరిగింది ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి సత్ర పల్లి సాంబశివరావు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో రైతులకు సకాలంలో ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులు సాగు పనులు ప్రారంభిస్తున్న ఈ సమయంలో యూరియా, డీఏపీ, పొటాష్, కాంప్లెక్స్ ఎరువులు సరిపడా నిల్వ ఉంచి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు అవసరమైన ఎరువులు, నాణ్యమైన విత్తనాలు, పురుగుమందులు అందించడంతో పాటు రైతు సేవా కేంద్రాల ద్వారా పంపిణీ ప్రక్రియను పటిష్టంగా నిర్వహించాలని సూచించారు. ఎరువుల కొరత కారణంగా రైతులు ప్రైవేట్ వ్యాపారుల వద్ద అధిక ధరలకు కొనుగోలు చేయాల్సిన పరిస్థితి రాకుండా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని అన్నారు. అలాగే రైతులకు పంటల సాగుపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, వ్యవసాయ అధికారులను గ్రామాల్లో అందుబాటులో ఉంచాలని కోరారు. వ్యవసాయ రంగం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా ఉన్నందున రైతుల అవసరాలను ప్రభుత్వం ప్రాధాన్యతగా తీసుకోవాలని ఈ సందర్భంగా రైతులకు ఎరువులు, విత్తనాల సరఫరాపై నిరంతర పర్యవేక్షణ చేపట్టి, ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో. సిపిఎం సీనియర్ నాయకులు. సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు. బొల్లం రాజు. మడి నరసింహారావు. పిట్టల నాగమణి. కుంజరాజు. తోట పద్మ. ఎం సుదర్శన్. తాటి నరసింహారావు. తదితరులు పాల్గొన్నారు.

## నవ చైతన్య యువజన సంఘం ఆధ్వర్యంలో

### డిఎం అండ్ హెచ్ ఓ కి ఆసుపత్రికి సంబంధించిన వివిధ సమస్యలపై వినతిపత్రం అందజేత




**గుండాల,జూన్19(మనం న్యూస్):** గుండాల మండలం కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పలు సమస్యలపై డిఎంహెచ్ఓ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా నవ చైతన్య యువజన సంఘం నాయకులు మాట్లాడుతూ గుండాల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గతంలో ప్రస్తుతం ఒక్కరే డాక్టర్ ఉన్నారని అతను కూడా సస్పెన్షన్ లో ఉన్నారని తక్షణమే ఇద్దరు డాక్టర్ల ను నియమించాలని పి హెచ్ సి పరిధిలో రెండు అంబులెన్స్ లు ఉండగా ఒకటి మరమ్మత్తులకు గురై అందుబాటులో లేదని, మరొకటి ఇల్లందు మండలానికి బదిలీ చేశారని బదిలీ చేసిన అంబులెన్స్ ను తిరిగి గుండాల మండలానికి కేటాయించాలని నలుగురు స్టాఫ్ నర్సులు సేవలందించిన పి. హెచ్.సి లో ప్రస్తుతం ఒక్కరే స్టాఫ్ నర్స్ విధులు నిర్వహిస్తున్నారు తక్షణమే నలుగురు రెగ్యులర్ స్టాఫ్ నరుసులను కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని ఫార్మసీస్ట్ పోస్ట్ ఖాళీగా ఉన్నందున,ఫార్మసిస్ట్ ను నియమించాలని ఆసుపత్రిలో మహిళా డాక్టర్ నియామకంచేపట్టాలని మహిళా డాక్టర్ లేక మహిళలు అనేక ఇబ్బందులకు గురవుతున్నా గర్భిణీ స్త్రీలు తక్షణమే మహిళా డాక్టర్ నియమించాలని పోస్టుమార్టం మార్చురి లేక స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గర్భిణీ స్త్రీలకు గతంలో స్కానింగ్ సెంటర్ గుండాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉండేది,దానిని ఇల్లందు ఆసుపత్రికి బదిలీ చేయడంతో గర్భిణీ స్త్రీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తక్షణమే దానిని గుండాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కు బదిలీ చేసే విధంగా చర్యలు తీసుకోవాల. ఆస్పత్రిలో మందుల కొరత ఉండి ప్రజలు తీవ్రఇబ్బందు లు ఎదుర్కొంటున్నారని పూర్తిస్థాయిలో మందులు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సాయనపల్లి,చెట్టుపల్లి,ముత్తాపురం సబ్ సెంటర్లకు పూర్తిస్థాయిలో స్టాఫ్ నియామకం చెయ్యాలలని డయాలసిస్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని కోరారుఈ కార్యక్రమంలో నవచైతన్య యువజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు

# నీటిపారుదల ప్రాజెక్టుల భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలి

## --ఇరిగేషన్ భూ సేకరణ కమిషనర్ శివకుమార్ నాయుడు



**అశ్వాపురం, జూన్ 19 (మనం న్యూస్) :** సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణ, పరిహారం చెల్లింపులు వేగవంతం చేయాలని ఆర్ అండ్ ఆర్, ఇరిగేషన్ భూసేకరణ కమిషనర్ కె శివకుమార్ నాయుడు అధికారులను ఆదేశించారు. శుక్రవారం అశ్వాపురం మండలంలోని సీతమ్మసాగర్ ప్రాజెక్టు, సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు మొదటి పంప్ హౌస్‌ను క్షేత్రస్థాయిలో పరిశీలించిన అనంతరం బీజీ కొత్తూరులోని సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ మొదటి పంప్ హౌస్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అంకిత్‌తో కలిసి భూసేకరణ పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు, సీతమ్మసాగర్ బహుళార్ధక ప్రాజెక్టు, పులుసుబొంత, సింగభూపాలెం ప్రాజెక్టులతో పాటు ఇతర సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ, పరిహారం చెల్లింపులు, అటవీ అనుమతులు, సర్వే పనులు, కోర్టు కేసుల పురోగతిపై ప్రాజెక్టుల వారీగా సమీక్షించారు. ప్రాజెక్టుల అమలులో ఎదురవుతున్న సమస్యలను వెంటనే పరిష్కరించి, భూసేకరణ ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులకు న్యాయమైన పరిహారం అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, అవార్డుల జారీ మరియు పరిహారం చెల్లింపుల ప్రక్రియలో ఎలాంటి జాప్యం జరగకుండా చూడాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. రెవెన్యూ, నీటిపారుదల శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పెండింగ్ అంశాలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సాగునీటి ప్రాజెక్టులు నిర్దేశిత గడువులోగా పూర్తయ్యేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించి నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. సమీక్ష సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ఫేజ్--1 కింద 1,522 ఎకరాల భూసేకరణకు గాను మొత్తం అవార్డులు జారీ చేసినట్లు తెలిపారు. ఫేజ్--2లో 2,365 ఎకరాలకు అవార్డులు జారీ చేసి భూనిర్వాసితులకు పరిహారం చెల్లించినట్లు పేర్కొన్నారు. ఫేజ్--3లో 1,621 ఎకరాలకు గాను 1,350 ఎకరాలకు అవార్డులు జారీ చేయగా, 903 ఎకరాలకు పరిహారం చెల్లించి భూములను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మిగిలిన భూములకు సంబంధించి ప్రభుత్వ నిధులు అందిన వెంటనే పరిహారం చెల్లింపులు పూర్తి చేస్తామని చెప్పారు. డిస్ట్రిబ్యూటరీ ప్యాకేజీలు--1, 2, 6లకు సంబంధించిన భూసేకరణ పనులు పురోగతిలో ఉన్నట్లు వివరించారు. సీతమ్మసాగర్ బహుళార్ధక ప్రాజెక్టు, పులుసుబొంత, సింగభూపాలెం ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ పురోగతిని కమిషనర్‌కు వివరించారు. భూసేకరణ ప్రక్రియను మరింత వేగవంతం చేసేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీనివాస్ రెడ్డి, ల్యాండ్ సర్వే అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాసరావు, ఎస్‌డీఎల్‌సీలు రవీంద్రనాథ్, వెంకట్రావు, మండల తహసీల్దార్లు, భూసేకరణ విభాగ అధికారులు రమేష్, యాసీన్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# అశ్వాపురం సీఐను మర్యాదపూర్వకంగా కలిసిన బిజెపి నాయకులు

**అశ్వాపురం, జూన్ 19 (మనం న్యూస్) :** అశ్వాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన సిలివేరు ఎల్లయ్యను శుక్రవారం మండల బిజెపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసి , శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు మహబూబాబాద్ పార్లమెంట్ కన్వీనర్ ముస్కు శ్రీనివాసరెడ్డి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి తాటిపాముల ఐలయ్య, సురకంటి లింగారెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ సోమ కృష్ణకుమారి, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు కొల్లు లింగారెడ్డి, ఓబిసి మోర్చా మండల అధ్యక్షులు గోసుల రాములు, మండల ప్రధాన కార్యదర్శి సున్నం సారయ్య, ఉపాధ్యక్షులు బండ్ల నాగేశ్వరరావు, గాదె శ్రీకాంత్ ,చీమల శ్రీలత, చింతల నరేష్,



జంగిలి వెంకటేశ్వర్లు, కోండ్రు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

## - కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎంఎల్ఏ





**చర్ల, జూన్ 19 (మనం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలో కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు జరిగాయి. కుర్నపల్లి, ఎర్రబోరు, రామచంద్రపురం గ్రామాల నుండి వివిద పార్టీలకు చెందిన సుమారు 300 మంది భద్రాచలం ఎంఎల్ఏ డాక్టర్ తెల్లం వెంకట్రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనులు ప్రజలను కాంగ్రెస్ పార్టీ వైపు ఆకర్షిస్తున్నాయని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, నాయకత్వంపై విశ్వాసంతో వివిధ గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు పార్టీలో చేరడం సంతోషకరమని పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని, గ్రామ స్థాయిలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు చీమలమర్రి మురళీకృష్ణ, కాంగ్రెస్ పార్టీ చర్ల మండల అధ్యక్షులు విజయ నాయుడు, సీనియర్ నాయకులు పోలిన లంకరాజు, పోట్రు బ్రహ్మానంద రెడ్డి, గుండెపూడి భాస్కరరావు, మేడబత్తిన వాసు తదితరులు పాల్గొన్నారు.

మనం



# మణుగూరు

మణుగూరు మున్సిపాలిటీ - మణుగూరు మండలం - అశ్వాపురం

# ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌పై సీఎం రేవంత్ వ్యాఖ్యలు సిగ్గుచేటు



**బూర్గంపహాడ్, జూన్ 19(మనం న్యూస్):** ఆరుట్ల ప్రభుత్వ పాఠశాల ప్రారంభోత్సవం నేపధ్యంలో సీఎం రేవంత్రెడ్డి బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్కుమార్ బాడీ షేమింగ్ను ఉద్దేశించి చదువుకున్న ఒకాయన గుండు కొట్టుకుంటే ఉన్న మతి పోయిందని హేళనగా వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని బూర్గంపహాడ్ బీఆర్ఎస్ నాయకులు కేవీ రమణ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ గురుకుల విద్యావ్యవస్థ నుంచి పేద విద్యార్థులను ఎవరెస్ట్ శిఖరం ఎక్కించిన విద్యావేత్త, లక్షలాది పేద విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయిలో విద్య, ఉపాధి అవకాశాలు అందించడంలో కీలకపాత్ర పోషించడమే కాకుండా దేశభద్రతలో ఐపీఎస్ అధికారిగా సైతం విశిష్ట సేవలు అందించిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ను సీఎం వ్యక్తిగతంగా ఇలా దూషించడం సిగ్గుమాలిన చర్యగా అభివర్ణిస్తూ ఈ వ్యాఖ్యలను తక్షణమే ఉపసంహరించుకుని బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# నకిలీ విత్తనాలు విక్రయిస్తే పీడీ యాక్ట్ కేసులు: సీఐ వెంకటేశ్వరరావు



**కరకగూడెం, జూన్ 19(మనం న్యూస్):** నకిలీ విత్తనాలను రైతులకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని ఏడూళ్ల బయ్యారం సీఐ వెంకటేశ్వర రావు హెచ్చరించారు. నకిలీ విత్తనాల విక్రయాలను అరికట్టేందుకు శుక్రవారం కరకగూడెం మండలంలోని పలు ఎరువులు, విత్తనాల దుకాణాలను సీఐ వెంకటేశ్వరరావు, కరకగూడెం ఎస్ఐ పీవీఎన్ రావు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దుకాణాల్లో విత్తనాల నిల్వలు, అనుమతులు, నాణ్యత ప్రమాణాలు, సంబంధిత రికార్డులను పరిశీలించారు. నకిలీ విత్తనాలు, నకిలీ ఎరువులు విక్రయిస్తూ రైతులను మోసం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. నకిలీ విత్తనాల వల్ల రైతులు ఆర్థికంగా నష్టపోవడమే కాకుండా పంట దిగుబడిపై తీవ్ర ప్రభావం పడుతుందని పేర్కొన్నారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే వ్యాపారులపై కేసులు నమోదు చేయడంతో పాటు అవసరమైతే పీడీ యాక్ట్ కింద చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. రైతులు విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో తప్పనిసరిగా బిల్లులు తీసుకోవాలని, గుర్తింపు పొందిన డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని అధికారులు సూచించారు. తనిఖీల్లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన సీఐను మర్యాద పూర్వకంగా కలిసిన దోసపాటి



**అశ్వాపురం, జూన్ 19 (మనం న్యూస్) :** అశ్వాపురం మండల స్టేషన్ హౌస్ ఆఫీసర్ గా ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన సిలివేరు ఎల్లయ్యను శుక్రవారం దోసపాటి రంగారావు చారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్ దోసపాటి పిచ్చేశ్వరరావు మర్యాదపూ ర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఐకు శుభాకాంక్షలు తెలిపి, పూల బొకే అందజేసి,శాలువాతో సన్మానించి, జ్ఞాపికను అందజేశారు .

# 1/70 చట్టం మంత్రులకు వర్తించదా...!



## తుమ్మలపై బీఆర్ఎస్ నేతల సంచలన ఆరోపణలు!

**అశ్వారావుపేట, జూన్ 19(మనం న్యూస్ ) :** రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుపై బీఆర్ఎస్ నాయకులు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. స్థానిక శ్రీ శ్రీ కళ్యాణ మండపంలో మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ ఇంచార్జ్ ఉప్పల వెంకటరమణ మంత్రి తుమ్మలపై సంచలన ఆరోపణలు చేశారు. ఎన్నికల కమిషన్‌కు సమర్పించిన అఫిడవిట్లలో ఆయన చూపిన భూముల వివరాలపై, అలాగే రాష్ట్రంలో మొక్కజొన్న రైతుల పట్ల ప్రభుత్వం అవలంబిస్తున్న తీరుపై పలు ప్రశ్నలు సంధించారు. ఈ మేరకు వారు మీడియా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడారు.

**షెడ్యూల్డ్ ఏరియాలో భూములు ఎలా వచ్చాయి?**

తుమ్మల నాగేశ్వరరావు 2014 ఎన్నికల సమయంలో సమర్పించిన అఫిడవిట్‌లో దమ్మపేట మండలం, నాగుపల్లి గ్రామంలో తనకు 26 ఎకరాల 9 గుంటల భూమి ఉందని పేర్కొన్నారు. అయితే, ఇటీవలి 2023 నవంబర్ ఎన్నికల అఫిడవిట్‌లో అదే నాగుపల్లి గ్రామంలో 36 ఎకరాల 11 గుంటల భూమి ఉన్నట్లు చూపించారు. అంటే 2014 నుండి 2023 మధ్య కాలంలో అదనంగా 10 ఎకరాల 2 గుంటల భూమి పెరిగింది అని బీఆర్ఎస్ నేత వివరించారు. నాగుపల్లి 1/70 చట్టం వర్తించే షెడ్యూల్డ్ గిరిజన ఏరియా పరిధిలోకి వస్తుందని, గిరిజనేతరులకు ఇక్కడ రిజిస్ట్రేషన్లు నిషేధమని పేర్కొంటూ, ఈ 10 ఎకరాల భూమి ఆయనకు ఏ విధంగా దక్కిందో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

**మొక్కజొన్న కొనుగోళ్లలో ఘోర వైఫల్యం**

తెలంగాణ రాష్ట్రంలో, ముఖ్యంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మొక్కజొన్న అత్యధికంగా పండుతుందని నేతలు గుర్తుచేశారు. నవంబర్, డిసెంబర్ నెలల్లో వేసిన పంట మార్చి నాటికే కల్లాల్లోకి వచ్చినప్పటికీ, ప్రభుత్వం సకాలంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆరోపించారు. ?వ్యవసాయ శాఖ సమాచారం ప్రకారం రాష్ట్రంలో 11 లక్షల 21 వేల ఎకరాల్లో మొక్కజొన్న సాగు జరిగిందని, ఎకరానికి 26 క్వింటాళ్ల చొప్పున లెక్కించినా దాదాపు 30 లక్షల టన్నుల దిగుబడి వస్తుందని తెలిపారు. కానీ, ప్రభుత్వం కేవలం 27.51 శాతం మాత్రమే కొనుగోలు చేసిందని, వ్యవసాయ శాఖ నివేదికలో 53.9 శాతం కొనుగోళ్లు పూర్తయ్యాయని తప్పుడు లెక్కలు చూపిస్తున్నారని మండిపడ్డారు. రైతులు నష్టపోయి దళారులకు అమ్ముకున్న తర్వాత, ఏప్రిల్, మే నెలల్లో కేంద్ర ప్రభుత్వానికి లేఖలు రాయడం మంత్రిగారి చేతగానితనానికి నిదర్శనమని విమర్శించారు.

**ఆంధ్రా కంపెనీకి మేలు.. ప్రభుత్వ ఖజానాకు గండి!**

బుగ్గపాడు ఫుడ్ ప్రాసెసింగ్ జోన్‌లో ఒక ఆంధ్రా కంపెనీకి ప్రయోజనం చేకూర్చేలా మంత్రి వ్యవహరించారని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ అక్కడ ఎకరా భూమి ధరను రూ. 40 లక్షల 75 వేలుగా నిర్ణయిస్తే, సదరు కంపెనీకి మాత్రం ఎకరా రూ. 20 లక్షల చొప్పున 70 ఎకరాల భూమిని కేటాయించేందుకు క్యాబినెట్ ఆమోదం పొందేలా చేశారని దుయ్యబట్టారు.

?అంతేకాకుండా, సీతారామ ప్రాజెక్ట్ పరిధిలోని మొండివర్రె గ్రామం నుండి నిబంధనలకు విరుద్ధంగా 24 గంటల పాటు గ్రావెల్ మట్టి తరలిస్తూ మైనింగ్, ఇరిగేషన్, పోలీస్ శాఖలను గుప్పిట్లో పెట్టుకున్నారని ఆరోపించారు. రైతుల ప్రయోజనాలను విస్మరించి, తన అనుచరులకు, మిత్రులకు మేలు చేయడమే ధ్యేయంగా మంత్రి పనిచేస్తున్నారని నేతలు విమర్శించారు.

**అర్హత లేకున్నా రూ.1900 కోట్ల ప్రాజెక్ట్ రాఘవ లీలలు**

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి చెందిన రాఘవ కన్‌స్ట్రక్షన్స్ టెండర్ల వ్యవహారంలో జరుగుతున్న అక్రమాలను బీఆర్ఎస్ నేత విపులంగా వివరించారు. కేంద్ర ప్రభుత్వం అమృత్ 2.0 పథకం కింద హైదరాబాద్ మురుగునీటి శుద్ధి కోసం రూ. 4,000 కోట్ల నిధులు కేటాయించగా, అందులో ఒక ప్యాకేజీ కింద రూ. 1,973 కోట్ల ప్రాజెక్ట్‌ను రాఘవ కన్‌స్ట్రక్షన్స్ దక్కించుకుందని తెలిపారు. ఈ టెండర్ దక్కించుకోవడానికి రాఘవ కంపెనీకి అర్హత లేదని, అందుకోసం వారు బి.వి.ఎస్.ఆర్ అనే అర్హత కలిగిన కంపెనీని 51 శాతం లీడ్ పార్ట్నర్‌గా పెట్టుకుని టెండర్ దక్కించుకున్నారని, కట్ చేస్తే టెండర్ చేతికి రాగానే, సదరు బి.వి.ఎస్.ఆర్ కంపెనీని పక్కనబెట్టి, రాఘవ కన్‌స్ట్రక్షన్స్ 51 శాతం లీడ్ పార్ట్నర్‌గా మారేలా రాష్ట్ర మంత్రిమండలితో జీవోపై సంతకం చేయించుకున్నారన్నారు. అర్హత లేని కంపెనీకి అంత పెద్ద ప్రాజెక్ట్ కట్టబెట్టడానికేనా ఈ మంత్రిమండలి పనిచేస్తోంది? అని ప్రశ్నించారు.

**చరిత్రలో ఎరుగని విచిత్రం: 'ఆర్థిక మంత్రి' పేషీ ముందే కాంట్రాక్టర్ల ధర్నా!**

రాష్ట్ర సచివాలయంలో ఎన్నడూ లేని విధంగా డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క పేషీ ముందు 300 నుండి 400 మంది కాంట్రాక్టర్లు వచ్చి ధర్నాకు దిగడం దేశ చరిత్రలోనే విచిత్రమైన సంఘటన అని బీఆర్ఎస్ నేత ఎద్దేవా చేశారు. ఆ కాంట్రాక్టర్లు తమ బిల్లులు విడుదల చేయాలని ధర్నా చేయడం లేదని ప్రభుత్వం అడుగుతున్న 10 శాతం టాక్స్ కమిషన్లు మేము ఇచ్చుకోలేం అంటూ ధర్నాకు దిగారు. సచివాలయంలో ఆర్థిక మంత్రి పేషీ చుట్టూ ఇండో-పాక్ బోర్డర్ తరహాలో పోలీస్ సెక్యూరిటీ ఎందుకు పెట్టాల్సి వచ్చింది? కాంట్రాక్టర్లు కమిషన్ల ఒత్తిడి తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకుంటారనే భయంతోనే కదా!" అని వ్యాఖ్యానించారు.

**సవాల్‌కు సిద్ధం.. ముగ్గురు మంత్రులూ ఫెయిల్!**

ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న ముగ్గురు మంత్రులూ ప్రజా ప్రయోజనాలను గాలికొదిలేసి, స్వంత లాభాలు, కమిషన్ల కోసమే పనిచేస్తున్నారని, ప్రజా సేవలో వంద శాతం వైఫల్యం చెందారని బీఆర్ఎస్ ధ్వజమెత్తింది. తాము చేసిన ఈ ఆరోపణలన్నీ పక్కా ఆధారాలతో చేస్తున్నామని, దమ్ముంటే మంత్రులు తమ సవాల్‌ను స్వీకరించి బహిరంగ చర్చకు రావాలని, తాము అన్ని ఆధారాలు ప్రజల ముందు ఉంచుతామని బీఆర్ఎస్ నేతలు సవాల్ విసిరారు.



## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**దమ్మపేట, జూన్ 19(మనం న్యూస్ ) :** అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు శ్రీ రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మొద్దులగూడెం గ్రామంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి రాహుల్ గాంధీ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పంచాయతీ సర్పంచ్ బేతం రుక్మిణి మాట్లాడుతూ దేశ ప్రజల సంక్షేమం, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేస్తున్న నాయకుడు రాహుల్ గాంధీ అని పేర్కొన్నారు. గాంధీ కుటుంబం దేశ నిర్మాణంలో అందించిన సేవలు చిరస్మరణీయమని, మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ దూరదృష్టి భారతదేశాన్ని సమాచార సాంకేతిక రంగంలో ముందంజలో నిలిపిందని, మాజీ ప్రధాని ఇందిరా గాంధీ నాయకత్వం దేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు రావు రఘు, మాట్లాడుతూ దేశ ఐక్యత, సామాజిక న్యాయం, యువత సాధికారత కోసం రాహుల్ గాంధీ చేస్తున్న కృషి నేటి తరానికి స్ఫూర్తిదాయకమని, ప్రజల సమస్యలను తెలుసుకోవడానికి నేరుగా ప్రజల మధ్యకు వెళ్లే నాయకత్వం ఆయనదేనని అన్నారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు రాహుల్ గాంధీ ఆశయాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణలో ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు,మహిళలు, పాల్గొన్నారు.

# సర్ కార్యక్రమం విజయవంతం చేయాలి

## రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి




**ఖమ్మం, జూన్ 19(మనం బ్యూరో):** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఈ ఆర్ ఓ లతో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ, ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 25వ తేదీ నుంచి జూలై 24వ తేదీ వరకు బూత్ స్థాయి అధికారులు ప్రతి ఇంటికి ఎన్యూమరేషన్ ఫారాలు అందజేయడం, ఫారం పూర్తి చేసిన తర్వాత తిరిగి తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బూత్ స్థాయి అధికారులు ముఖ్యపాత్ర పోషిస్తారని, పట్టణాలలో మ్యాపింగ్, అన్ మ్యాపింగ్ విభాగాలుగా సమాచారాన్ని విభజించి సవరణ కార్యక్రమం చేపట్టాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు, బూత్ స్థాయి ఏజెంట్లకు సమావేశాలు నిర్వహించి సంబంధిత ఫోటోలు, మీటింగ్ మినిట్స్ నమోదు చేయాలని తెలిపారు. ఎన్యుమరేషన్ ఫారాలు స్థానిక భాషలో ముద్రించబడతాయని, బూత్ స్థాయి అధికారుల ద్వారా ఓటర్లకు అందజేయబడిన ఎన్యూమరేషన్ ఫారాలు తీసుకొని సంబంధిత పోర్టల్ లో అప్లోడ్ చేయాలని తెలిపారు. జిల్లా స్థాయిలో కలెక్టర్లు, ఈ ఆర్ ఓ లు క్షేత్రస్థాయిలో తరచుగా పర్యటించి సమగ్ర సవరణ కార్యక్రమాన్ని పరిశీలించాలని తెలిపారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంపై మీడియా ద్వారా ప్రజలకు తెలియజేయాలని, మ్యాపింగ్ చేయబడని ఓటర్ల వివరాలను అప్డేట్ ఆప్షన్ ద్వారా నమోదు చేయాలని తెలిపారు. జూలై 24వ తేదీ లోగా పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ పూర్తి చేయడం జరుగుతుందని, జూలై 31వ తేదీన ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రచురించడం జరుగుతుందని, జూలై 31వ తేదీ నుంచి ఆగస్టు 30వ తేదీ వరకు అభ్యంతరాల స్వీకరణ, జూలై 31వ తేదీ నుంచి సెప్టెంబర్ 28వ తేదీ వరకు అభ్యంతరాల పరిష్కరణ, అక్టోబర్ 1వ తేదీన తుది ఓటరు జాబితా ప్రచురణ జరుగుతుందని తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించాలని, మీటింగ్ మినిట్స్ నమోదు చేయాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణలో భాగంగా ప్రతి పోలింగ్ కేంద్రంలో 1 వేయి 200 మందికి మించి ఓటర్లు ఉండకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల సంబంధించిన బూత్ స్థాయి అధికారుల వివరాలు ప్రజలందరికీ తెలిసేలా ప్రచారం చేయాలని, బూత్ స్థాయి అధికారులకు వృద్ధ, అనారోగ్య, దివ్యాంగ ఓటర్ల నమోదు విషయంపై ప్రత్యేక శిక్షణ అందించాలని తెలిపారు. ఒకే కుటుంబం సంబంధించిన ఓటర్లందరూ ఒకే పోలింగ్ కేంద్రంలో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మీడియా, సోషల్ మీడియా ద్వారా వచ్చే ప్రతికూల వార్తలపై వెంటనే స్పందించాలని, తప్పుడు ప్రచారాన్ని నిరోధించాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ, ఓటరు జాబితా ప్రత్యేకసమగ్ర సవరణ కార్యక్రమం పురస్కరించుకొని జిల్లాలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసి అవగాహన కల్పించామన్నారు. బూత్ స్థాయి అధికారులకు, బూత్ స్థాయి ఏజెంట్లకు శిక్షణా కార్యక్రమాలు చేపట్టామన్నారు. ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంపై జిల్లాలో బ్యానర్లు, హోర్డింగ్ల ద్వారా, ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాకు ప్రచార సామాగ్రి, బూత్ స్థాయి అధికారుల కిట్లు చేరినట్లు అన్నారు. ఎన్యుమరేషన్ ఫారాల పూర్తి, ఏ ఏ ధృవీకరణలు తీసుకోవాలో బూత్ స్థాయి అధికారులకు పూర్తి అవగాహన కల్పిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సదానందం, ఖమ్మం ఆర్డీవో శ్రీనివాస్, కలెక్టరేట్ ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ ఎం ఏ. రాజు, డిటి అన్సారీ, ఎన్నికల విభాగ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# గుండాల ప్రభుత్వాసుపత్రిలో ఖాళీలను భర్తీ చేయాలి

### డిఎంహెచ్ఓకి సిపిఐ వినతి



**గుండాల,జూన్19(మనం న్యూస్):** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ గుండాల మండల సమితి ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి ఎం హెచ్ ఓ కి వినతి పత్రం అందజేశారు ఏపీ మండల కార్యదర్శి వాగబోయిన రమేష్ మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అత్యంత మారుమూలప్రాంతమైనటువంటి గుండాల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఖాళీగా ఉన్న అన్ని విభాగాల్లో భర్తీ చేయడంతోపాటు ఇద్దరూ రెగ్యులర్ డాక్టర్లను ముఖ్యంగా మహిళా డాక్టర్ ని నియమించాలి మహిళా డాక్టర్ లేక ఇక్కడి మహిళలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అదేవిధంగా స్టాఫ్ నర్స్ ఇద్దరు ఫార్మసిస్టులను గైనకాలజిస్ట్ ను డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయాలని కోరారు గుండాల మండలానికి కేటాయించిన రెండు అంబులెన్స్ ను గుండాలకు కేటాయించాలని కోరారు ఈ కార్యక్రమంలో బికేఎంయు మండల కార్యదర్శి గడ్డం శ్రీనివాస్ ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎస్కే షాహిద్ బొమ్మెర రమేష్ తదితరులు పాల్గొన్నారు

# గుండాల పిహెచ్‌సిని సందర్శించిన డీఎంహెచ్ఓ తూకారాం రాథోడ్

### చాట్ల వనజ మృతిపై సమగ్ర విచారణ జరిపి కలెక్టర్‌కు నివేదిక సమర్పిస్తాం





**గుండాల,జూన్ 19 (మనం న్యూస్):** గుండాల మండల పరిధిలోని శంభునిగూడెం గ్రామానికి చెందిన నిండు గర్భిణి చాట్ల వనజ, ఆమె గర్భంలోని శిశువు మృతి చెందిన ఘటనపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి (డీ ఎం హెచ్ ఓ) తూకారాం రాథోడ్ గురువారం గుండాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజాసంఘాల నాయకులతో మాట్లాడి ఘటనకు సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు. ఇప్పటికే విధుల్లో నిర్లక్ష్యం వహించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న వైద్యుడిని సస్పెండ్ చేసినట్లు తెలిపారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ నిర్వహించి పూర్తి నివేదికను జిల్లా కలెక్టర్‌కు సమర్పిస్తామని డీఎంహెచ్ఓ వెల్లడించారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా అన్ని చర్యలు తీసుకుంటామని, విచారణలో వెలుగులోకి వచ్చే అంశాల ఆధారంగా తదుపరి చర్యలు ఉంటాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో ఉన్న సిబ్బంది కొరత, మౌలిక వసతుల సమస్యలపై కూడా స్థానికులు డీఎంహెచ్ఓ దృష్టికి తీసుకెళ్లగా, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.

# మానసిక విద్యతో పాటు శారీరక విద్య ఎంతో అవసరం

### – క్రీడా దినోత్సవంలో ప్రదానోపాధ్యాయుడు హరిప్రసాద్



**చర్ల, జూన్ 19 (మనం న్యూస్) :** విద్యార్దులకు తరగతి గదిలో భోదించే మానసిక విద్య ఎంత అవసరమో శారీరక విద్య కూడా అంతే అవసరమని చర్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రదానోపాధ్యాయుడు హరిప్రసాద్ అన్నారు. బడిబాట కార్యక్రమంలో బాగంగా శుక్రవారం పాఠశాల ఆవరణలో క్రీడా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రదానోపాధ్యాయుడు హరిప్రసాద్ విద్యార్దులను ఉద్దేసించి ప్రసంగించారు. క్రిడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక ఆరోగ్యాన్ని ఇస్తుందని తెలిపారు. విద్యార్దులు చదువులతో పాటు ఇన్ డోర్, అవుట్ గేమ్స్ లలో చురుకుగా పాల్గొనాలని సూచించారు. ఆటపాటలతో కూడా విద్యార్దులను పాఠశాలవైపు ఆకర్షింపవచ్చని ఈ దిశగా ఉపాధ్యాయులు ప్రయత్నించాలని విజ్ఞప్తి చేసారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమణ, క్రీడా ఉపాధ్యాయులు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ సికిల్ సెల్ దినోత్సవం

### – డాక్టర్ కందుల దినేష్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం









**టేకులపల్లి జూన్ 19( మనం న్యూస్ ):** టేకులపల్లి మండలం సులానగర్ గ్రామ పరిధిలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ సికిల్ సెల్ ఎనీ మియా.సందర్భంగా (నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్) అసాంక్రమిక వ్యాధుల జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కందుల దినేష్ ఆధ్వర్యంలో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సులానగర్ లో సికిల్ సెల్ వ్యాధి నిర్ధారణ కొరకు సికిల్ సెల్ క్యారియర్లకు ఉచిత జన్యు నిర్ధారణ పరీక్షల శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ శిబిరానికి ముఖ్యఅతిథిగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ తుకారం రాథోడ్ హాజరయ్యి సికిల్ సెల్ క్యారియర్లకు వారి తల్లిదండ్రులకు మరియు సిబ్బందికి ఈ వ్యాధిపై అవగాహన కల్పించారు. 2047వ సంవత్సరం నాటికి భారతదేశం నుండి సికిల్ సెల్ రక్తహీనతను తొలగించడానికి గాను భారత ప్రభుత్వం మరియు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ఖరీదైన ఉచిత నిర్ధారణ పరీక్షలను వినియోగించుకుని సికిల్ సెల్ వ్యాధి లేని సమాజం స్థాపన కొరకు అందరూ సహకరించాలని కోరారు. ఈ వ్యాధి తల్లిదండ్రుల నుండి పిల్లలకు జన్యుపరంగా వచ్చే రక్త సంబంధిత వ్యాధి అని దీనివల్ల ఎర్ర రక్త కణాలు కొడవలి ఆకారంలోకి మారి త్వరగా నాశనం అవ్వడం వల్ల శరీరానికి సరిపడా ఆక్సిజన్ అందక బలహీనత అలసట బరువు తగ్గడం కామెర్లు కాలేయం మరియు ప్లీహము వాపు తీవ్రమైన నొప్పులు ఇతర ఆరోగ్య సమస్యలు ఏర్పడతాయని కాబట్టి వివాహానికి ముందు ఉన్న యువతి యువకులు సంతానం కోరుకునే దంపతులు గర్భిణీ స్త్రీలు వ్యాధి వచ్చే ప్రమాదం ఉన్న వ్యక్తులు తప్పనిసరిగా వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. సికిల్ సెల్ ఎనీమియా ఒక తీవ్రమైన వ్యాధి అని దీనిని ముందుగానే గుర్తించడం వల్ల సరైన చికిత్స పొందడానికి సహాయపడుతుందని అన్నారు. సీసీంబ్ ( సెంటర్ ఫర్ సెల్యూలర్ మరియు మాలిక్యులర్ బయాలజీ ) హైదరాబాద్ నుండి వచ్చిన డాక్టర్ గిరిరాజ్ రతన్ చందక్ ఆధ్వర్యంలోని వైద్య బృందం స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించడం జరిగింది. అంతకుముందు అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో డాక్టర్ కంచర్ల వెంకటేష్, మనిషా, పుణ్యశ్రీ, ఆరోగ్య విస్తరణ అధికారులు రాంప్రసాద్ హరి కిషన్ దేవా పున్నమయ్య రంజిత్ పబ్లిక్ హెల్త్ నర్స్ ఆఫీసర్ చంద్రకళ, విజయ కౌన్సిలింగ్ హారిక ఇంద్రజ రుక్సానా ధరణి కిరణ్ కుమారి ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# కామాంధుడు గౌస్ పాషాకు ఉరిశిక్ష విధించాలి

### ఖమ్మం మున్నేరు స్విమ్మింగ్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ర్యాలీ




**ఖమ్మం, జూన్ 19(మనం న్యూస్):** బాలికపై అఘాయిత్యానికి పాల్పడిన కామాంధుడు గౌస్ పాష కు ఉరిశిక్ష విధించాలని డిమాండ్ చేస్తూ ఖమ్మం మున్నేరు స్విమ్మింగ్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం ఎన్‌టిఆర్ సర్కిల్ నుండి ఇల్లందు క్రాస్ రోడ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు కోదాటి గిరి మాట్లాడుతూ శుక్రవారం అంతర్జాతీయ లైంగిక హింస వ్యతిరేక దినోత్సవం అని ,తమ స్విమ్మర్స్ అసోసియేషన్ తరపున చిన్నారులు, మహిళలపై జరుగుతున్న లైంగిక హింస కు వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించామని తెలిపారు. ఇటీవల ఖమ్మం పట్టణంలో సభ్యసమాజం తలదించుకునేలా పన్నెండేళ్ళ చిన్నారి పై అఘాయిత్యానికి పాల్పడి, సాక్ష్యం లేకుండా చేయాలని బిల్డింగ్ పైనుండి చిన్నారి ని తోసివేసిన నిందితుడు గౌస్ పాష కు ఉరిశిక్ష విధించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. భాధిత చిన్నారి ఆరోగ్యం మెరుగుపడే వరకు ప్రభుత్వం నాణ్యమైన చికిత్స ఉచితంగా అందించాలని, బాధిత కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కొనకంచి వీరభద్రరావు, గౌరవ అధ్యక్షులు సిరిపురపు బుజ్జి, గౌరవ సలహాదారులు కనకం జనార్థన్ రావు, కొల్లు మాధవరావు, ఆటోమొబైల్ జానీ, ఎస్‌కె నాగుల్ మీరా, యడ్లపల్లి రమేష్, తూము శ్రీనివాస్ రావు, చింతనిప్పు రవి, సూదగాని సురేందర్, కొలిపాక నాగేశ్వరరావు, బొక్కా రాంరెడ్డి, ఏపూరి దామోదర్, ఆనంద్, నాంగండ్ల నరేందర్, పాల్గొన్నారు.

# సర్‌ను నిష్పాక్షికంగా...

(మొదటి పేజీ తరువాయి)

తొలగించే ప్రక్రియను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు.ఎస్ఐఆర్ కార్యక్రమం ద్వారా శాశ్వతంగా వలస వెళ్లిన ఓటర్లు, మరణించిన ఓటర్ల వివరాల తొలగింపు, డబుల్ ఎంట్రీలతొలగింపు జరుగుతుందని తెలిపారు. జూన్ 25 నుండి జులై 24 వరకు బూత్ లెవల్ అధికారులు ప్రతి ఇంటిని సందర్శించి ఓటర్ల వివరాలను పూర్తి స్థాయిలో ధృవీకరించాలని ఆదేశించారు. ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని, ప్రతి అర్హమైన ఓటరుని గుర్తించి జాబితాలో చేర్చాలని తెలిపారు. డ్రాఫ్ట్ ఓటరు జాబితా సిద్ధం చేసే ముందు ప్రతి వివరాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు.ప్రతి బీఎల్వోకు ఎస్ఐఆర్ నిబంధనలు, విధి విధానాలు, ఫీల్ వెరిఫికేషన్ విధానం, ఫారాల నిర్వహణపై పూర్తి అవగాహన, పట్టు ఉండేలా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. శిక్షణ కోసం అవసరమైన అన్ని ఏర్పాట్లు సమయానికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలందరూ ఈ ప్రత్యేక సవరణ కార్యక్రమంలో పాల్గొనాలని జిల్లా కలెక్టర్ అన్నారు. వివరాలు, కావాల్సిన ధృవీకరణలు బూత్ స్థాయి అధికారి సందర్శన సందర్భంగా సిద్ధం గా ఉంచాలన్నారు. ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమానికి ప్రజలందరూ సంపూర్ణంగా సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు.

ఈ కార్యక్రమంలో రఘునాథపాలెం మండల తహసీల్దార్ శ్వేత, గ్రామ సర్పంచ్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**ఖమ్మం, జూన్ 19(మనం న్యూస్):** రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలను భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలోని 23వ డివిజన్ పరిధిలోని ముస్తఫా నగర్ సెంటర్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ ఖమ్మం అర్బన్ జిల్లా అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్



చేసి వేడుకలను ప్రారంభించారు. అనంతరం రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ పట్ల తమ నిబద్ధతను చాటారు. అలాగే స్థానిక ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాగండ్ల దీపక్ చౌదరి మాట్లాడుతూ, దేశ ప్రజలు రాబోయే రోజుల్లో రాహుల్‌గాంధీని భారతదేశ ప్రధానమంత్రిగా చూడాలని ఆకాంక్షిస్తున్నారని పేర్కొన్నారు. పేద, మధ్యతరగతి ప్రజల సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, ప్రజల సమస్యల పరిష్కారమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు వడ్డెబోయిన నరసింహారావు, 23వ డివిజన్ అధ్యక్షులు మహమూద్, ఖాదర్ బాబా, సంపతం నర్సింహారావు, దొడ్డా రాము, జీవీవీఎల్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కౌసూరి ప్రసాద్, పాలకుర్తి నాగేశ్వరరావు, కోనేటి నారాయణ, ప్రతిభ రెడ్డి, ఓబీసీ సెల్ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, ఐఎన్‌టియుసి నగర అధ్యక్షులు నరాల నరేష్ మోహన్ నాయుడు, తుపాకుల శ్రీను, బొమ్మిశెట్టి రమేష్, బొమ్మ ఉదయ్, తోళ్ల రాకేష్, పాతగాని రమణ, అబ్బాస్, తిరుమల శెట్టి జయ ప్రకాష్ మెహరాజ్, సిద్దాల నగేష్, సయ్యద్ ఇక్బాల్, ఖాజా పాషా తదితరులు పాల్గొన్నారు.

# రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు తప్పవు : ఎస్ఐ

**కారేపల్లి, జూన్ 19 (మనం న్యూస్) :** నకిలీ సరుకులు అంటగట్టి రైతులను మోసం చేస్తే ఫెర్టిలైజర్స్ యజమానులపై కఠిన చర్యలు తప్పవని కారేపల్లి పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఎస్సై బైరు గోపి హెచ్చరించారు.ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు శుక్రవారం కారేపల్లి ఎస్సై బైరు గోపి,వ్యవసాయ



శాఖ అధికారి బట్టు అశోక్ తో కలిసి ఫెర్టిలైజర్స్ దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై బైరు గోపి మాట్లాడుతూ నకిలీ విత్తనాలు,పురుగుమందుల విక్రయాలను కట్టడి చేసి రైతులకు నాణ్యమైన విత్తనాలు,ఎరువులు అందేలా చూడాలనే సంకల్పంతో వ్యవసాయ శాఖ,పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పలు ఫర్టిలైజర్స్ అండ్ సీడ్స్ షాపులను సందర్శించి ఆకస్మిక తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు.విక్రయాల రికార్డులు,స్టాక్ వివరాలు,లైసెన్సులు,బిల్లుల నిర్వహణ,నిల్వలను క్షుణ్ణంగా పరిశీలించి రైతులకు విక్రయిస్తున్న విత్తనాలు,ఎరువులు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయా లేదా అనే విషయాన్ని గుర్తించినట్లు తెలిపారు.ప్యాకెట్లపై ఉన్న తయారీ తేదీలు,గడువు తేదీలు,కంపెనీ గుర్తింపు తదితర అంశాలను వారు పరిశీలించి,రైతులను మోసం చేసి నకిలీ విత్తనాలు,నకిలీ ఎరువులు,నాసిరకం పురుగుమందులు విక్రయిస్తున్నట్లు గుర్తిస్తే సంబంధిత దుకాణాల యజమానులపై కఠిన చర్యలు తీసుకుని పీడీ యాక్ట్ ద్వారా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.రైతులు వ్యవసాయ సీజన్ ప్రారంభంలో విత్తనాలు,ఎరువులు కొనుగోలు చేసే సమయంలో తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని సూచించారు.బిల్లు లేకుండా కొనుగోలు చేసిన వస్తువుల విషయంలో భవిష్యత్తులో సమస్యలు తలెత్తితే చర్యలు తీసుకోవడం కష్టమవుతుందని తెలిపారు.అదేవిధంగా అనుమానాస్పదంగా కనిపించే విత్తనాలు,ఎరువుల గురించి వెంటనే వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం అందించాలని కోరారు.

# నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

## ఎస్ ఐ కూచిపూడి జగదీష్

## మండల వ్యవసాయ శాఖ అధికారి నారెడ్డి సీతారాం రెడ్డి

**తిరుమలాయపాలెం జూన్ 19 (మనం న్యూస్)** మండలంలో నకిలీ, అనుమతి లేని విత్తనాలు విక్రయిస్తూ రైతులను మోసం చేస్తే ఎంతటి వారైనా సరే వదిలిపెట్టేది లేదని, వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తిరుమలాయ పాలెం సబ్ ఇన్స్పెక్టర్ (ఎస్సై)



కూచిపూడి జగదీష్, మండల వ్యవసాయ అధికారి (ఏవో) శ్రీనారెడ్డి సీతారామరెడ్డి సంయుక్తంగా హెచ్చరించారు. శుక్రవారం మండల కేంద్రంలోని పలు విత్తన విక్రయ దుకాణాలను వారు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై జగదీష్, ఏవో సీతారామరెడ్డి స్వయంగా రంగంలోకి దిగి దుకాణాలలోని స్టాక్ రిజిస్టర్లు, బిల్ బుక్కులు, ఓ-ఫామ్స్, జీఓటీలను నిశితంగా పరిశీలించారు. కంపెనీల నిబంధనలు, డీలర్ల లైసెన్సుల గడువులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. వానాకాలం సాగు సీజన్ ప్రారంభమైనందున రైతులు మోసపోకుండా ఉండేందుకే ఈ ముందస్తు తనిఖీలు చేపట్టామన్నారు. ఏ డీలరైనా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినా, రికార్డులలో తేడాలున్నా లైసెన్సులు రద్దు చేయడమే కాకుండా క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఎస్సై జగదీష్ కరాఖండిగా చెప్పారు. రైతులు కూడా విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు తప్పనిసరిగా అధికారిక బిల్లులు తీసుకోవాలని ఏవో సీతారామరెడ్డి సూచించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో ఏఈఓ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసాను, రైతులు పంట అమ్మిన డబ్బులను అందించాలి

## జడ్పీ మాజీ చైర్మన్ లింగాల కమల రాజు

**మధిర, జూన్ 19 (మనం న్యూస్) :** రైతు భరోసా ను వెంటనే అందించాలని డిమాండ్ చేశారు జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజు. శుక్రవారం స్థానిక బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు పార్టీ నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం ఆర్థిక శాఖ మంత్రి గా బట్టి విక్రమార్క రైతుల ఆందోళన పట్టదా.. బిఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ రైతుల వ్యవసాయానికి సంబంధించిన రైతుబంధు, పంటల కొనుగోలు వేగవంతంగా జరిగాయి రైతుల ఖాతాలలోని అమౌంట్ టంగుటంగున పడ్డాయి. కాంగ్రెస్ ప్రభుత్వంలో తెలంగాణ రాష్ట్రం రాకముందు ఉన్న పాలనగా మారిపోయింది. ఆర్థిక శాఖ మంత్రి కి కాసులు గల గల లాడుతున్నావే తప్ప రైతుల విలవిల మాత్రం కనిపించడం లేదు.. రైతు గోసన ను పట్టించుకుని వెంటనే రైతుబంధు పంట కొనుగోలు డబ్బులు రైతు ఖాతాల్లో పంపించాలని బిఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తుంది. రైతులకు యూరియా ఎరువులు అందించాలంటే యాప్ ద్వారా నమోదు చేయాలంటే వ్యవసాయ పనులు వదిలేసి వ్యవసాయ అధికారులు చుట్టూ తిరగాలని ప్రశ్నించారు. వ్యవసాయ సీజన్ ప్రారంభమైనందున రైతులకు విత్తనాలు ఎరువులను సకాలంలో అందే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని లింగాల కోరారు. ఈ సమావేశంలో మధిర



సొసైటీ అధ్యక్షులు బిక్కు కృష్ణ ప్రసాద్, కౌన్సిలర్ వైవిఅప్పారావు. మాజీ టిఆర్ఎస్ పార్టీ టౌన్ మరియు పట్టణ అధ్యక్షులు పాల్లెపోతు వెంకటేశ్వర్లు, రావూరి శ్రీనివాసరావు, ఏఎంసీ మాజీ చైర్మన్ చిత్తార్ నాగేశ్వరరావు, శివాలయం మాజీ చైర్మన్ వంకాయలపాటి నాగేశ్వరరావు, మాజీ కౌన్సిలర్లు ధరావత్ మాధవి, మధిర మండల రైతు సంఘం మాజీ అధ్యక్షుడు చావా వేణు, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ రంగి శెట్టి కోటేశ్వరరావు, మున్సిపల్ కోఆప్షన్ మాజీ సభ్యులు కొఠారి రాఘవ,నాయకులు కటికల సత్యనారాయణ రెడ్డి, పార్శ్య శ్రీనివాస్ రావు, బాల నాగబాబు, చీరాల రాంబాబు, వంగవీటి మాజీ సర్పంచ్ బొగ్గులు వీరారెడ్డి, కృష్ణాపురం మాజీ సర్పంచ్ బుర్రి సునీత బాబు, బొగ్గుల భాస్కర రెడ్డి, యువ నాయకులు అబ్బూరి రామన్, వేల్పుల శివ, కుర్ర రంజిత్ పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశాన్ని ప్రారంభించిన సర్పంచ్

**చింతకాని, జూన్ 19 (మనం న్యూస్):** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద నిర్మించిన గృహప్రవేశ కార్యక్రమాన్ని జగన్నాధపురం గ్రామ సర్పంచ్ తాళ్లూరి స్వప్న కన్నెబోయిన గోపి యాదవ్, అంబటి వెంకటేశ్వరరావు కలిసి లబ్ధిదారులు గుంటముక్కల రమాదేవి -రామకృష్ణ ఇంటిని ప్రారంభించారు. ఈ సందర్భంగా రమాదేవి రామకృష్ణ దంపతులకు శుభాకాంక్షలు తెలియజేసి, వారి కొత్త ఇంటిలో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కన్నెబోయిన గోపి యాదవ్, మత్కేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు హాజరై గృహప్రవేశ వేడుకలో పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ.. పేదల సొంతింటి కలను సాకారం చేయడమే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యమని, ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి గృహ సౌకర్యం కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బందెల నాగార్జున, జగన్నాధపురం గ్రామ శాఖ అధ్యక్షులు అరువూరి



వెంకటేశ్వర్లు, మొదటి వార్డ్ సభ్యులు తోటకూరి హరీష్, తాళ్లూరి రమేష్, పందిళ్ళపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు నాగసూరారెడ్డి,కాంగ్రెస్ నాయకులు చిర్ర సుబ్బయ్య, బొప్పారం గ్రామ శాఖ అధ్యక్షుడు హలీమ్, గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు తదితరులు, పాలుగోన్నారు.

# జగన్నాధపురంలో తాగునీటి సమస్య పరిష్కారానికి సర్పంచ్ ప్రత్యేక చర్యలు

**చింతకాని, జూన్ 19 (మనం న్యూస్) :** చింతకాని మండలంలోని జగన్నాధపురం గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు గ్రామ సర్పంచ్ తాళ్లూరి స్వప్న--రమేష్ ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. మిషన్ భగీరథ నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడిన నేపథ్యంలో గ్రామ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా గ్రామ పంచాయతీ ట్యాంకర్‌తో పాటు మత్తేపల్లి పంచాయతీ ట్యాంకర్‌ను కూడా వినియోగించి గ్రామంలోని అన్ని వీధులకు తాగునీటిని సరఫరా చేస్తున్నారు. ఇటీవల కురిసిన అకాల వర్షాలు, గాలివానల కారణంగా విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో నీటి పంపింగ్ ప్రక్రియకు ఆటంకం ఏర్పడింది. అయితే విద్యుత్ సరఫరా పునరుద్ధరించబడిన వెంటనే నీటి ట్యాంకులను నింపి, సాయంత్రం వేళల్లోనైనా ప్రజలకు తాగునీరు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు




చేపడుతున్న సర్పంచ్ తాళ్లూరి స్వప్న--రమేష్ సేవలను గ్రామ ప్రజలు అభినందిస్తున్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండి పనిచేస్తూ గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్నారని స్థానికులు పేర్కొన్నారు.

# లక్ష్మీపురం కాంగ్రెస్ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**ఎర్రుపాలెం, జూన్ 19 (మనం న్యూస్) :** మండల పరిధిలో లక్ష్మీపురం గ్రామంలో సర్పంచ్ తలపరెడ్డి నాగిరెడ్డి అధ్యక్షతన జరిగింది ఇందులో భాగంగా నూతన గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడిగా వాకా లక్ష్మీ నారాయణ ని ఉపాధ్యక్షులుగా శీలం వెంకటేశ్వరరెడ్డి ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది అలాగనే గ్రామ కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులుగా యన్నం వెంకట్రామిరెడ్డి మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా వేమిరెడ్డి భవాని బీసీ సెల్ అధ్యక్షుడిగా మిరియాల వెంకటేశ్వర్లు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా కామసాని వేణుగోపాల్ రెడ్డి గాంధీ పదం అధ్యక్షులుగా యన్నం రవి శంకర్ రెడ్డి సేవాదళ్ అధ్యక్షులుగా గూడూరు శ్రీనివాసరెడ్డి అధ్యక్షులుగా బొగ్గుల రామకోటరెడ్డి కామసాని శ్రీనివాసరెడ్డి శీలం నాగిరెడ్డి పార్టీ నాయకుల ఆధ్వర్యంలో గ్రామ నూతన కాంగ్రెస్ కమిటీగా ఏర్పాటు



చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు బొగ్గుల శ్రీనివాసరెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు చిట్టి బాబు కర్నాటి రామారావు క్లస్టర్ ఇన్చార్జులు పాల్గొన్నారు